సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 17 | సంచిక: 156
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | బుధవారం 03 జూన్ 2026
Published from Hyderabad, Vijayawada.

## మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు
- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హార్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!!



న్యూఢిల్లీ,జూన్2(సాక్ష్యం): పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లేబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ

మిగతా 2 లో..



## కారుణ్య నియామకాలకు కుమార్తెలూ అర్హులే

### సంచలన తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,జూన్2(సాక్ష్యం): కారుణ్య నియామకాలకు వివాహిత కుమార్తెలు కూడా అర్హులేనని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహిత కుమార్తెను కుటుంబం నిర్వచనం నుంచి

మిగతా 2 లో..



## కర్నాటక సీఎంగా నేడు శివకుమార్ ప్రమాణం

### రాహుల్ సహా పలువురు కాంగ్రెస్ నేతల హాజరు

బెంగళూరు,జూన్2(సాక్ష్యం): కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డీకే శివకుమార్ 3న

మిగతా 2 లో..



## బీజేపీకి సింగం అన్నామలై గుడ్‌బై!

### తదుపరి కొత్త పార్టీ ఏర్పాటుపై దృష్టి సొంత పార్టీతో ఉపఎన్నికల్లో పోటీ!!

కోయంబత్తూరు, జూన్ 2(సాక్ష్యం): తమిళనాడు రాజకీయాల్లో సంచలన మార్పు చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా ఎంతో క్రేజ్ సంపాదించుకున్న ఐపీఎస్ మాజీ అధికారి,

మిగతా 2 లో..

# త్వరలోనే ఉద్యోగాల భర్తీ

- త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల
- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- రుణమాఫీతో రైతులను రుణ విముక్తి చేశాం
- తొలి ఏడాదిలోనే రూ.22 వేల కోట్లు జమ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చిత్తశుద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- రాష్ట్ర మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ
- అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం



**సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.**

హైదరాబాద్, జూన్ 2(సాక్ష్యం): తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్,

మిగతా 5 లో..



# వికసిత భారత్.. వికసిత తెలంగాణ

### తెలంగాణ సంస్కృతిని ముందుకు తీసుకెళతాం

## అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

### ఢిల్లీలో తెలంగాణ అవరతణ వేడుకల్లో నితిన్ నబీ

### ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక

### రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,జూన్2(సాక్ష్యం): తెలంగాణ అభివృద్ధి, సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లాలన్నది బీజేపీ సంకల్పం' అని బిజెపి జాతాయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. పీఎం కిసాన్ యోజన ,ము ద్ర లోన్లు, జన్ ధన్ ఖాతాలు అందించాం. మౌలిక వసతులు,రోడ్లు,రహదారులు, రైల్వేలైన్లు ఏర్పాటు చేస్తున్నాం. వికసిత భారత్ కావాలంటే వికసిత తెలంగాణ కావాలి. ఒక అవినీతి పరుడు చేతుల్లోంచి మరో అవినీతి పరుడి చేతుల్లోకి వెళ్ళింది. తెలంగాణ కలలును సాకారం చేస్తాం' అని నితిన్ నబీన్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అలానే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, టీజీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు

మిగతా 5 లో..

### సంక్షేమం నుంచి సంక్షోభంలోకి

# తెలంగాణ

### పుష్కర తెలంగాణ కాస్తా ముష్కర తెలంగాణ

### తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్



హైదరాబాద్,జూన్2(సాక్ష్యం): తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళు లర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా పలువురు తెలంగాణ కళాకారులకు కేటీఆర్ సన్మానం

మిగతా 5 లో..

## తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త

### ఆర్ అండ్ బిలో 222 ఖాళీ ఇంజనీర్ల భర్తీ

హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరో కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్హత కలిగిన అభ్యర్థులకు ఇది మంచి అవకాశంగా మారనుంది. రోడ్లు, భవనాల శాఖలో మొత్తం 222 ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నోటిఫికేషన్‌లో భాగంగా 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు, 19 ఎన్విరాన్‌మెంటల్

మిగతా 5 లో..

## 91 మంది ఖైదీలకు ప్రభుత్వం క్షమాభిక్ష

### వారి ఉపాధికి తోడ్పాటు అందిస్తామన్న జైళ్లశాఖ డిజి

హైదరాబాద్,జూన్2(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం 91 మంది ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేసింది. దీంతో ప్రకటించిన ఖైదీలు జైళ్ల నుంచి విడుదల కానున్నారు. ఈ విషయాన్ని తెలంగాణ జైళ్ల శాఖ డీజీ

మిగతా 2 లో..

# తెలంగాణలో పోటీ చేస్తాం

- జనసేన పుట్టిందే తెలంగాణలో
- అందుకే ఇక్కడ ఎన్నికల్లో పోటీ చేస్తుంది
- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు
- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చుకున్నా
- తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే
- తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతం
- ఎవరి తాటాకు చప్పుళ్లకు జనసేన భయపడేది లేదు
- మీడియా సమావేశంలో జనసేనాని పవన్ స్పష్టీకరణ



హైదరాబాద్,జూన్2(సాక్ష్యం): తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణ లో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కల్యాణ్ వివరించారు. తెలంగాణ

మిగతా 3 లో..

## నాలుగు కోట్ల ప్రజల జాగీరు తెలంగాణ

- నీ అయ్య జాగీర్ కాదు మిస్టర్ పవన్
- తెలంగాణపై అక్కసు వెళ్లగక్కడమే తెలుసు
- పవన్ మీడియా వ్యాఖ్యలపై మండిపడ్డ పొన్నం



హైదరాబాద్,జూన్2(సాక్ష్యం): ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల జాగీరు.. నీ అయ్యా జాగీరు కాదంటూ జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రాష్ట్ర

మిగతా 5 లో..

## తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు: వైఎస్ జగన్

అమరావతి, జూన్ 2: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ ఎక్స్(ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో, రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా వైఎస్ జగన్ తెలంగాణ ప్రజలతో, ఇక్కడి ప్రభుత్వాలతో సోదరభావంతోనే వ్యవహరిస్తూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రాలు రెండయినా జాతి ఒక్కటే

**తెలంగాణ ఆవిర్భావ శుభాకాంలు తెలిపిన సిఎం, డిప్యూటి సిఎం**

అమరావతి,జూన్2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రాంతాలుగా రెండు రాష్ట్రాలు ఏర్పడినా.. తెలుగుజాతి అంతా ఎప్పటికీ ఒక్కటే అని సీఎం అన్నారు. మూడున్నర కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలతో యువత బలిదానాలతో సిద్ధించిన రాష్ట్రం తెలంగాణ అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఏర్పడి నేటికి 12 ఏళ్లు. ప్రాంతాలుగా రెండు రాష్ట్రాలు ఏర్పడినా... తెలుగు జాతి అంతా ఎప్పటికీ ఒక్కటే. అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పోటీ పడి దూసుకుపోవాలి. ఎంతో చరిత్ర, సాంస్కృతిక నేపథ్యం ఉన్న తెలుగు గడ్డ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలి. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఏపీ రాజధాని అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా వెలగాలి. ప్రతి తెలుగు కుటుంబానికి అభివృద్ధి ఫలాలు దక్కాలి. అత్యుత్తమ జీవన ప్రమాణాలు పొందాలి. వికసిత్ భారత్ 2047 లక్ష్యంలో మన రెండు రాష్ట్రాలు కలిసి పని చేసి, కీలక భూమి పోషించి తెలుగు వైభవాన్ని, ప్రాభవాన్ని చాటాలి' అంటూ సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 'మూడున్నర కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలతో యువత బలిదానాలతో సిద్ధించిన రాష్ట్రం తెలంగాణ. ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించి పుష్కర కాలం పూర్తయిన సందర్భంగా యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. జనసేన ఊపిరులూదుకున్నది తెలంగాణ గడ్డపైనే. ఈ నేల నుంచే వారసత్వంగా పోరాట పటిమను పుణికి పుచ్చుకున్నది. అణగారినవర్గాల సంక్షేమం, యువత ఆకాంక్షలు, వ్యక్తి స్వేచ్ఛకు విఘాతం కలిగితే గళం వినిపించే తెగువ తెలంగాణలో ఉంది. అటువంటి లక్షణం జనసేన శ్రేణుల్లోనూ నిండుగా ఉంది. ఘనమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపద విలసిల్లే తెలంగాణ రాష్ట్రం సమున్నతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. తెలంగాణ కోసం బలిదానం చేసిన ప్రతి ఒక్కరికీ అంజలి ఘటిస్తున్నాను' అంటూ పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## అభివృద్ధిపై జగన్ నీతులు విడ్డూరం

అమరావతిపై విషం చిమ్ముతూనే ఉన్నారు

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి,జూన్2: రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి మాట్లాడుతూ.. అమరావతి గురించి వైఎస్ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారాహిత్యమైనవన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిని ఐదేళ్ల పాలనలో అల్లకల్లోలం చేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు. రాజధాని నిర్మాణాన్ని అర్ధంతరంగా నిలిపివేసి ఇప్పుడు అభివృద్ధిపై నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందంటూ జగన్ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టి.. ఇప్పుడు మావిగన్ అంటూ మాయ మాటలు చెప్తున్నారంటూ జగన్‌పై మంత్రి రాంప్రసాద్ రెడ్డి నిప్పులు చెరిగారు. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది గత వైసీపీ పాలనలోనే అని విమర్శించారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులు నిలిపి వేసి.. తద్వారా వేలాది కుటుంబాలను ఇబ్బందులకు గురి చేశారంటూ జగన్ తీరును మంత్రి మండిపల్లి తుర్పారబట్టారు. మరావతికి భూములు ఇచ్చిన రైతుల విశ్వాసాన్ని దెబ్బతీశారంటూ ఆ పార్టీ అగ్రనేతలపై మంత్రి నిప్పులు చెరిగారు. ఐదేళ్లు అధికారంలో ఉండి రాజధాని అభివృద్ధికి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. ఇప్పుడు అమరావతిపై అసత్యాలు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ జగన్ వైఖరిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వివరించారు. అమరావతి నిర్మాణానికి కేంద్రం, రాష్ట్రం కలిసి వేగంగా చర్యలు చేపడుతున్నాయని పేర్కొన్నారు.

ఃరాజధాని అభివృద్ధిని అడ్డుకున్న వారే అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. వైసీపీ హయాంలో నిలిచిపోయిన పనులను కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి మండిపల్లి స్పష్టం చేశారు. రైతుల ఆకాంక్షలు, రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాజధాని నిర్మాణం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అమరావతి అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని.. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన అంశమన్నారు. జగన్ చేసిన విధ్వంసాన్ని సరిదిద్దుతూ అమరావతిని తిరిగి గాడిలో పెడుతున్నామని ఆయన వివరించారు. రాజధానిపై రాజకీయాలు కాకుండా రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెట్టాలని వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. అమరావతి రాష్ట్ర గౌరవానికి ప్రతీక, దాని నిర్మాణాన్ని పూర్తి చేయడం ప్రభుత్వ బాధ్యత అని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## వేలేరుపాడులో అగ్నిప్రమాదం

ఇద్దరు మహిళల సజీవ దహనం

ఏలూరు,జూన్2: వేలేరుపాడులో మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. వేలేరుపాడులో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోగా, రెండు పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై పోలీసులకు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందగానే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూరిళ్లలో ఒక్కసారిగా మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. మంటలు భారీగా ఎగసిడపటంతో ఇళ్లలో ఉన్న ఇద్దరు మహిళలు బయటకు రాలేక మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. మృతుల వివరాలు, అగ్నిప్రమాదానికి కారణాలపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## మూఢనమ్మకాలతో యువకుడి దారుణ హత్య

పార్వతీపురం,జూన్2: మూఢనమ్మకాల కారణంగా చోటుచేసుకున్న దారుణ హత్య కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. వెలగవలస గ్రామానికి చెందిన తాడంగి రమేష్ (30) అనే యువకుడిని చేతబడి చేస్తున్నాడనే అనుమానంతో కొందరు గ్రామస్తులు దారుణంగా హత్య చేసిన ఘటన సంచలనం సృష్టించింది. హత్య అనంతరం నిందితులు మృతదేహాన్ని శ్మశానంలో దహనం చేసేందుకు ప్రయత్నించారు. అయితే సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని దహన కార్యక్రమాన్ని అడ్డుకుని, మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి సోదరుడు శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

**కూటమి నేతలతో సమన్వయం చేసుకుని సాగాలి**

**మన ఓట్లు తీసేందుకు గొడ్డలి పార్టీ కుట్ర చేసే యత్నం**

**ప్రతి ఒక్కరూ సైతికిల్ వాడాలి..నేరుగా ప్రజలను కలవాలి**

**పని చేయని వారిని నిర్మోహమాటంగా పక్కన పెట్టేస్తా**

**ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

అమరావతి,జూన్2: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెదేపా ఎమ్మెల్యేలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

జనసేన, భాజపాతో కలిసి సమన్వయం చేసుకొని 'సర్'ని పర్యవేక్షించాలన్నారు. తెదేపా ప్రధాన పార్టీగా ఉన్నందున పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 'సర్'పై తెదేపా ఎమ్మెల్యేలకు చంద్రబాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. శిక్షణ తరగతులకు హాజరుకాని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2002 తర్వాత ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది.

మన ఓట్లు తీసేసి.. వాళ్ల ఓట్లు పెట్టేలా కుట్రలకు గొడ్డలి పార్టీ వెనుకాడదు. 'సర్' సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మాకేం సంబంధం లేదన్నట్లుగా ఎంపీలు ఉంటే సరికాదు. జులై 14



లోపు ఓట్లు ఉండేలా చూసుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి. పార్టీ ఉంటేనే ప్రభుత్వం వస్తుందనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. సైకిల్ పవర్ చూపించేందుకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ సైకిల్ వాడండి. దీని వల్ల ఖర్చు సున్నా.. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఎలక్ట్రిక్ సైకిల్‌పై వీలైనన్ని ఎక్కువ ఇళ్లకు తిరుగుదాం. ఈ నెల 4న ఎన్డీయే సమావేశం తర్వాత భవిష్యత్ కార్యాచరణ చేపడతాం. 2024లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో పెరగాలి. ప్రతి బుధవారం పార్టీ క్యాలెండర్ తప్పనిసరిగా అమలు కావాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఎన్డీఏ సమన్వయ కమిటీల నియామకం జరగనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు.

క్షేత్రస్థాయిలో మిత్రపక్షాలను కలుపుకువెళ్లాలని.. బలం ఎక్కువా తక్కువా అనేది అనవసరమని, అటువంటి ఆలోచనలు కూడా పెట్టుకోవద్దన్నారు. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనని ఎమ్మెల్యేలకు సీఎం స్పష్టం చేశారు. ఈ నెల 4న ఎన్డీఏ నేతల సమావేశం జరగనుందని తెలిపారు. జెండా మోయాలంటే జెండా ద్వారా వచ్చిన అధికారంలో కార్యకర్తలను భాగస్వాములను చేయాల్సిందే అని చెప్పారు. పదవి ఎవరికీ శాశ్వతం కాదని.. పనిచేసినంత కాలం పదవికి ధోకా ఉండదని సీఎం అన్నారు. పని చేయకపోతే నమస్కారం పెట్టి ఎటువంటి మొహమాటం లేకుండా పక్కనపెట్టేస్తానని తేల్చిచెప్పేశారు. ఎవరూ వన్ టైం ఎమ్మెల్యేగా మిగిలిపోవద్దన్నారు. అమెరికన్ డెమోక్రసీలో రెండు సార్లు మాత్రమే ఎన్నికయ్యేందుకు అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. 'మన దగ్గర ప్రజలు మెచ్చినంత కాలం మనం ఎమ్మెల్యేగా ఉండవచ్చు. ఎమ్మెల్యేల ప్రవర్తన బాగుంటే.. ఓట్లు పడతాయి.. ప్రజలు ఆదరిస్తారు. ఎమ్మెల్యేల ప్రవర్తన బాగోలేకపోతే ఓట్లు పోతాయి.. ఆ విషయం అందరూ గుర్తుపెట్టుకోవాలి. పనిచేయకపోయినా పర్వాలేదు.. నోరు మాత్రం పారేసుకోవద్దు. తస్మాత్... జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యేలను చంద్రబాబు హెచ్చరించారు.

# కవిత పార్సిల్ రాజకీయం

**మీకు ముఖ్యమంత్రి పదవి ఎందుకు కవిత?**

**విగ్రహాలు కూల్చడానికి కుర్చీ కావాలా?**

**ప్రాంతాల మధ్య విద్వేషాలు రగల్చడానికా?**

**కవితకు బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్**

అమరావతి, జూన్ 2: కవిత చేసిన ఈ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. విగ్రహాలు కూల్చడానికి, ప్రాంతాల మధ్య విద్వేషాలు రగల్చడానికి మీకు ముఖ్యమంత్రి పదవి కావాలా కవిత గారు? అంటూ ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కావాలంటే మీకు 'జింఖానా గ్రౌండ్' అంత విశాలమైన హృదయం ఉండాలి; అంతే తప్ప చంచల్‌గూడ జైలు అంత చిన్న మనసు ఉండకూడదు అంటూ గతంలో ఆమె జైలుకు వెళ్లిన ఉదంతాన్ని గుర్తు చేస్తూ పరోక్షంగా సంచలన సెటైర్లు వేశారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండాలనుకునే వారు సమాజాన్ని జోడించేలా మాట్లాడాలి కానీ, ఇలా విగ్రహాలు పగులగొడతామంటూ విద్వేషాలు రెచ్చగొట్టడం తగదని హితవు పలికారు. ఇదే తరుణంలో హైదరాబాద్‌లో జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ నిర్వహించ తలపెట్టిన తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ కు పోలీసులు అనుమతి నిరాకరించడంపై కూడా విష్ణువర్ధన్ రెడ్డి స్పందించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయనే సాకుతో సభను అడ్డుకోవడం వెనుక కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. ఒక పక్క విపక్షాలు సెంటిమెంట్‌ను వాడుకుంటుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేళ పాత గాయాలను రేపుతూ, విగ్రహాల కూల్చివేత రాజకీయాలకు పిలుపునివ్వడం ద్వారా కవిత సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారాలని చూశారు. కానీ, దానికి విష్ణువర్ధన్ రెడ్డి ఇచ్చిన చంచల్‌గూడ కౌంటర్ సోషల్ మీడియాలో మరింత చర్చకు కారణం అవుతోంది. అంతకుముందు తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రాంతీయ విభేదాల మంటలు రాజుకుంటున్నాయి. ఇటీవల కల్వకుంట్ల కవిత స్థాపించిన తెలంగాణ రక్షణ సేన నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ నేతలను ఉద్దేశించి ఆమె చేసిన తీవ్ర వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య పొలిటికల్ హీట్‌ను పెంచాయి. దీనిపై భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి గట్టిగా కౌంటర్ ఇవ్వడంతో ఈ వివాదం సరికొత్త మలుపు తిరిగింది. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లో జరిగిన రౌండ్



టేబుల్ సమావేశంలో ఏపీ నేతలను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని సంచలన వ్యాఖ్యలు చేశారు. మేము అధికారంలోకి రాగానే ఇక్కడున్న ఆంధ్రా నాయకుల విగ్రహాలను పగలగొట్టి, వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న విజయవాడకు పార్సిల్ చేస్తాం అంటూ ఆమె తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ పెట్టాలనుకోవడంపై మండిపడుతూ.. ముందు ఆయన తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీ నేతలు ఇక్కడికి వచ్చి పెత్తనం చేయాలని చూస్తే పళ్లు రాలగొడతామంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి.

## భవిష్యత్ అంతా డిజిటల్ ఎకానమీదే

**ఆంధ్రప్రదేశ్ కీలక గమ్యస్థానంగా ఎదుగుతోంది**

**ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు రాబిన్ ఖుదాతో చంద్రబాబు భేటీ**

అమరావతి,జూన్2: భవిష్యత్తు డిజిటల్ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్ కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు. డిజిటల్ హబ్‌గా విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఆసియా-పసిఫిక్‌లో ప్రముఖ హైపర్‌స్కేల్ డిజిటల్ ఇన్‌ఫ్రా సంస్థ ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు రాబిన్ ఖుదాతో సమావేశమైనట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఛూజ్ ఎపి నినాదంతో పెట్టుబడుల ఆకర్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయనకు వివరించినట్లు తెలిపారు. విశాఖపట్నంలో 2 గిగావాట్ల హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుపై రాబిన్ ఖుదాతో సంప్రదింపులు జరిపినట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. ఏఐ, క్లౌడ్, నెక్ట్స్ జనరేషన్ టెక్నాలజీలకు విశాఖ కేంద్రంగా మారనుందన్నారు. ప్రపంచ స్థాయి డిజిటల్ ఎకోసిస్టమ్ నిర్మాణమే లక్ష్యమని సీఎం చంద్రబాబు వివరించారు. క్లీన్ ఎనర్జీ, కనెక్టివిటీ, నైపుణ్య యువతతో ఏపీకి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధిపై విస్తృత స్థాయిలో చర్చలు జరిగాయని సీఎం చంద్రబాబు వివరించారు. యువతకు ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాబిన్ ఖుదాకు సీఎం చంద్రబాబు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగస్వామ్య అవకాశాలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. పర్యావరణ హిత, సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించినట్లు చెప్పారు. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపాలని లక్ష్యంగా నిర్దేశిరచుకున్నట్లు రాబిన్ ఖుదాకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డిజిటల్ ఆర్థిక వ్యవస్థ నిర్మాణంపై రాబిన్ ఖుదాతో చర్చించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు వివరించారు.

## కలసి యోగా చేద్దాం.. యోగాంధ్రను నిలబెడదాం..

ఈ నెల 7 నుంచి పండగలా యోగా ప్రత్యేక కార్యక్రమాలు

సమష్టిగా కృషిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,జూన్2: ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 7వ తేదీ నుంచి 14 రోజుల పాటు జిల్లాస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. యోగాంధ్ర-2026 కార్యక్రమాలపై కలెక్టర్ లక్ష్మీశ



అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతేడాది యోగాంధ్రను విజయవంతంగా నిర్వహించి.. అందరికీ ఆదర్శంగా నిలిచామని, ప్రపంచ రికార్డులు సైతం సొంతం చేసుకున్నామని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు వైద్య ఆరోగ్యం, ఆయుష్, రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, మునిసిపల్, విద్య, పర్యాటకం, యువజన సంక్షేమం, క్రీడలు తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా థీమాటిక్ యోగాలో భాగంగా మన జిల్లాలో పోలీస్ థీమ్‌తో యోగా కార్యక్రమం జరగనుందని తెలిపారు. టూరిజం యోగాలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం, పవిత్ర సంగమం వద్ద, హరిత బెరం పార్కులో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, ఆసుపత్రులు, పార్కులు, మైదానాలు తదితర ప్రాంతంలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మునిసిపల్, అర్బన్ ప్రాంతంలోని ప్రతి పార్కులోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కూడళ్ల వద్ద స్క్రీన్లపై యోగా ప్రోటోకాల్‌కు సంబంధించిన వీడియోలను ప్రదర్శించాలని సూచించారు.

యోగా ఆరోగ్యకరమైన జీవనశైలికి ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొంటూ.. ప్రజలు, ప్రజాప్రతినిదులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా కృషిచేసి కార్యక్రమాలను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. అధికారులతో కలిసి 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌కు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ ఆవిష్కరించారు. వెన్యూ మ్యాపింగ్, పర్యవేక్షణ, ప్రజా భాగస్వామ్యం, శాఖల మధ్య సమన్వయంపై జిల్లాస్థాయి కమిటీ ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్న ప్రియదర్శిని, డా. ఎన్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డా. బుల్లయ్య, డా. ఎవల్ గవర్నమెంట్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. పి.జగదీష్, వైద్యాధికారులు డా. సుకన్య, డా. పద్మజ, డా. లలిత, డా. వాణి, డా. విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు పకడ్బందీగా ఏర్పాట్లు

భక్తులకు లోటు రాకుండా చర్యలు చేపట్టాలి

పుష్కరాల ఏర్పాట్లపై చంద్రబాబు సమీక్ష

అమరావతి,జూన్2: పుష్కరాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని సిఎం చంద్రబాబు అన్నారు. భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. వెలగపూడి సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘంతో కీలక సమావేశం నిర్వహించారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు జరుగనున్నాయి. పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై



అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. పుష్కరాల కోసం మౌలిక వసతుల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. నీటి వనరులు, రోడ్లు, ఆరోగ్య శాఖల సమన్వయంపై సమావేశంలో చర్చించారు. పుష్కర ఘాట్ల అభివృద్ధిపై అధికారులతో సీఎం సమీక్ష జరిపారు. పుష్కరాల నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి ఎండోమెంట్స్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరవగా.. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వర్చువల్‌గా హాజరయ్యారు. అలాగే సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, గోదావరి పుష్కరాల నోడల్ అధికారి వీరపాండియన్ సమీక్షకు హాజరయ్యారు.

## తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి జూన్ 18 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎఇఇ పోస్టులకు జూలై 13 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు జూలై 15 వరకు గడువు కల్పించారు. అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, వయోపరిమితి, ఇతర నిబంధనలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. నియామక ప్రక్రియలో భాగంగా రాత పరీక్షలను ఆగస్టు 10 నుంచి 17 వరకు నిర్వహించనున్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులను తుది ఎంపికకు పరిగణలోకి తీసుకుంటారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు కమిషన్ అధికారిక నోటిఫికేషన్‌ను పరిశీలించాలని సూచిస్తున్నారు.

## నాలుగు కోట్ల ప్రజల జాగీరు తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో జనసేనాని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీభవన్ వేదికగా స్పందించారు. మిస్టర్ పవన్ కళ్యాణ్.. ఇది మా అయ్య జాగీరే అని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ ఇక్కడికి వచ్చి పీకేదేంటని ఆయన ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ పెయిడ్ ఆర్టిస్ట్ అని అభివర్ణించారు. తన దగ్గర డబ్బులు ఉంటే తాను కూడా పవన్‌తో ఒక క్యారెక్టర్ చేయిస్తానన్నారు. తెలంగాణపై పవన్ కళ్యాణ్ మరోసారి అక్కసు వెళ్లగక్కారంటూ మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తి పవన్ అని తెలిపారు. గద్దర్‌కు కారు కొనిచ్చా అని చెప్పినందుకు ముందు క్షమాపణ చెప్పాలంటూ పవన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. చనిపోయిన వారి గురించి మాట్లాడాల్సిన అవసరం ఏంటని ఏపీ డిప్యూటీ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. తనకి ఆంధ్రాలోనే దిక్కు లేదని పవన్ చెప్పుకున్నాడని వ్యంగ్యంగా అన్నారు. ఉద్యమ సమయంలో కూడా ఆంధ్రా వాళ్ళని మేం ఏం అనలేదని పేర్కొన్నారు. మేం ఆంధ్రా వాళ్ళని ఏదో అన్నట్టు పవన్ కల్యాణ్ అబద్దాలు చెబుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో ఏ బిల్లు చేసినా తలుపులు మూసే పాస్ చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. కొండగట్టుకు ఇచ్చిన పైసలు మీ అయ్యా జాగీరా? అని సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు మీటింగ్ పెట్టడం గెలకడం కాదా? అంటూ అసహనం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ తిరిగితే జనాలు వస్తారు కానీ ఓట్లు వేయరని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ వచ్చినా, పోయినా మాకేం సంబంధం లేదన్నారు. తెలంగాణ ఎప్పుడైనా ఏపీ ప్రజలను స్వాగతిస్తూనే ఉంటుందని చెప్పారు. సినిమా నటుడిగా పవన్ ఎక్కడ తిరిగినా తమకేం ఇబ్బంది లేదన్నారు. పవన్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ద్వంద్వ వైఖరిని అద్దం పడుతున్నాయని విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌వేదికగా పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కల్యాణ్‌ది 'జనసేన' పార్టీ అని.. తెలంగాణలో బీజేపీ 'భజన సేన' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో నిరుద్యోగంపై కొట్లాడుతానని అన్న పవన్ కల్యాణ్‌కి.. కేంద్ర ప్రభుత్వం కారణంగా పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, పేపర్ లీక్ ఘటనలు కనిపించడం లేదా? అని నిలదీశారు. ఒకవేళ కనిపించినా నిలబడి కొట్లాడటానికి కాళ్ళు లేవట్లేవా?? అంటూ ఘాటుగా స్పందించారు. పవన్ ద్వంద్వ వైఖరికి ఎందుకని ప్రశ్నించారు. 'ఇది తెలంగాణ జాతి.. అమ్మలా ఆదరించడం తెలుసు.. తెలంగాణలో కుట్రలు చేస్తే అమ్మోరులా దహించడమూ తెలుసు' అంటూ పవన్‌ను హెచ్చరిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాలు ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

హైదరాబాద్,జూన్2(సాక్ష్యం): అమరవీరుల త్యాగాలకు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాలకు ప్రతీక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం లోక్‌భవన్‌లో గవర్నర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఆయన ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికీ గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. ఆధునిక తెలంగాణ నిర్మాణానికి పునాదులు వేసిన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా స్మరించుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అనే సూక్తిని ప్రస్తావిస్తూ, జన్మభూమి స్వర్గం కంటే గొప్పదని పేర్కొన్నారు. తెలంగాణ శతాబ్దాల నాటి సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ వ్యవసాయ వారసత్వం రాష్ట్ర అసలైన జీవనాడిగా నిలిచాయని గవర్నర్ అన్నారు. కాకతీయుల కాలం నాటి గొలుసుకట్టు చెరువుల నుంచి నేటి ఆధునిక సాగునీటి ప్రాజెక్టుల వరకు రైతాంగం చేసిన కృషి తెలంగాణను సస్యశ్యామలం చేసిందని కొనియాడారు. వ్యవసాయ రంగంతో పాటు ఐటీ, ఫార్మా, స్టార్టప్ తదితర రంగాల్లో తెలంగాణ అంతర్జాతీయ గుర్తింపు సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, 'సర్వే భవంతు సుఖినః' అనే ఆదర్శ స్ఫూర్తితో గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం, నగరాల ఆధునికీకరణ సమపాళ్లలో సాగుతూ సుసంపన్న తెలంగాణ నిర్మాణం జరగాలని గవర్నర్ ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించాలని గవర్నర్ ఆకాంక్షించారు. వేడుకల్లో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శ్రీ శశికిరణా చారి, లోక్ భవన్ అధికారులు, ఉద్యోగులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలోనే ఉద్యోగాల భర్తీ

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం

కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

కాగా.. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు జాతీయ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో హైదరాబాద్‌లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా



కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల

అలంకరించారు.రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు.



హనుమకొండలో అమరవీరుల స్థూపానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వద్ద నివాళి అర్పించి జెండాను ఆవిష్కరించారు. నల్గొండ క్లాక్ టవర్ కూడలి వద్ద అమరవీరుల స్థూపానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాళి అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పుష్పాలతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు పరేడ్ మైదానంలో జాతీయపతాకావిష్కరణ చేశారు. నల్గొండలోని కలెక్టరేట్‌లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడాలంటే నల్గొండ ప్రస్తావన లేకుండా ఒక్క పేజీ కూడా ముందుకు సాగదన్నారు. నల్గొండ కేవలం జిల్లా కాదని విప్లవాల పురిటి గడ్డ, అన్యాయంపై తిరగబడ్డ వీరుల అడ్డా అని వెంకట్‌రెడ్డి చెప్పారు. నా భూమి జోలికొస్తే ఆ భూమిలోనే నీ గోరీ కడతాం అని దొరల గుండెల్లో వణుకు పుట్టించిందన్నారు. నల్గొండ గడ్డ మన పిల్లలు లాఠీ దెబ్బలు తింటే, శ్రీకాంతాచారి తన ప్రాణాన్ని త్యాగం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేదని అన్నారు. తానెప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేరకపోతే ఈ పదవులు ఎందుకని నాడు మంత్రి పదవిని విసిరికొట్టి ఉద్యమంలోకి దిగిన చరిత్ర తనదన్నారు.

# వికసిత భారత్.. వికసిత తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యారు. ఈ సందర్భంగా నితిన్ నబీన్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, ప్రజల పోరాట స్ఫూర్తిని కొనియాడుతూ, అభివృద్ధి పథంలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చిన్న రాష్ట్రాల అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాలు ఏర్పాటు చేశాం. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ఇచ్చాం. తెలంగాణ అమరవీరులకు నివాళు

ధైర్యానికి, సంకల్పానికి,పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన గొప్ప చరిత్ర, వైభవోపేతమైన సంస్కృతిని కలిగి ఉంది. వికసిత భారత్ అనే మన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించడానికి కట్టుబడి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలూ, విజయాలూ కలగాలని ప్రార్థిస్తున్నాను' అంటూ మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి



లర్పిస్తున్నా. అమరవీరుల కలలు కన్న రీతిలో ఇంకా రాష్ట్రం వెనుకబడి ఉంది. చిన్నమ్మ సుష్మా స్వరాజ్ తెలంగాణ ఏర్పాటుకు కృషి చేశారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వారు అధికారంలో ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. జార్ఖండ్ ఏర్పాటు సమయంలో జార్ఖండ్ ఏర్పాటు కానివ్వం అన్నవారే ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. 'వికసిత్ భారత్' సంకల్పాన్ని సాకారం చేయడంలో భాగంగా.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానానికి, ప్రగతి పథానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పూర్తి మద్దతునిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. 'ఎక్స్'వేదికగా ప్రధాని మోదీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. 'తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజలు తమ సృజనాత్మకతకు, వ్యాపార దృక్పథానికి ప్రసిద్ధులు. ఈ రాష్ట్రం

అమిత్ షా కూడా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఉత్సాహభరితమైన సంస్కృతి, వారి అద్భుతమైన పారిశ్రామిక స్ఫూర్తితో రాష్ట్రం రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన ప్రగతి శిఖరాలను, సంపదను సాధించి.. దేశ కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేయాలని ఆయన ఆకాంక్షించారు. 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ వాయువ్య ప్రాంతం నుండి విడిపోయి, సుదీర్ఘ ప్రజాస్వామ్య పోరాటాల ఫలితంగా భారతదేశంలో సరికొత్త రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన సంగతిని ఈ సందర్భంగా జాతీయ మీడియా గుర్తుచేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విశిష్టమైన సంస్కృతి, అద్భుతమైన పారిశ్రామిక నైపుణ్యంతో దేశ గమనంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ రాష్ట్రం మరిన్ని ప్రగతి శిఖరాలను అధిరోహిస్తూ, భారతదేశ కీర్తి ప్రతిష్టలను మరింత గొప్పస్థాయికి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. జై తెలంగాణ!' అంటూ ముగించారు.

# సంక్షేమం నుంచి సంక్షోభంలోకి తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

చేశారు.అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నో పాటలు రాశారని కేటీఆర్ గుర్తు చేశారు. ఉద్యమ ప్రస్థానంలో కేసీఆర్ అనేక పాత్రలు పోషించారని, తెలంగాణ సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్

ప్రాణత్యాగానికీ సిద్ధపడ్డ నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడిన ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వేలాది కుటుంబాల కష్టాలను తీర్చిన నాయకుడు కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొందరు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ.. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే విజయం సాధించిందని, 2023 ఎన్నికల్లో కూడా ఒంటరిగానే పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి



సచ్చుడో' అనే నినాదంతో ముందుకు సాగి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కేసీఆర్ జీవిత గాథపై సినిమా తీయాలని ఒక దర్శకుడు తనను కలిసిన సందర్భాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆలోచిద్దామని కేసీఆర్ చెప్పారని, తెలంగాణ ఆవిర్భావం అనేది అన్ని ప్రతికూల పరిస్థితులను ఛేదించి సాధించిన చారిత్రక విజయమని ఆ దర్శకుడు అభిప్రాయపడ్డారని తెలిపారు. కేసీఆర్ అనే మూడు అక్షరాల ముందు 'ముఖ్యమంత్రి' అనే పదవి చాలా చిన్నదిగా కనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్.. 'పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల తెలంగాణగా మారిపోయింది. నిష్ఫల తెలంగాణగా మారిపోయింది' అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం పదవిని మాత్రమే కాదు.. అవసరమైతే

వచ్చిందని ఆరోపిస్తూ, ప్రస్తుతం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టే విధంగా పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తూ.. గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. 'వడ్డించిన విస్తరి లాంటి తెలంగాణను కుక్కలు చింపిన విస్తరిగా మార్చుతున్నారు' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ అన్నారు. అయితే ఈ పరిస్థితులు శాశ్వతం కాదని, 2028 డిసెంబర్‌లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సెంట్రింగ్ ప్రతినిధులు వెంటనే క్షమాపణ చెప్పాలి: గుంజి శ్రీనివాస్




**ఉప్పల్, జూన్ 2 (సాక్ష్యం):** తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ రంగ కార్మికులను కించపరుస్తూ సెంట్రింగ్ యూనియన్ ప్రతినిధులు చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండనీయమని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని శ్రీరామ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గుంజి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద శ్రీరామ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ తాపీ మేస్త్రీలను దళారులుగా అభివర్ణించడం కార్మిక సమాజాన్ని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవన నిర్మాణ రంగంలో ప్రతి వృత్తికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ఒక వర్గాన్ని మరొక వర్గంతో పోల్చి అవమానించడం సరైన పద్ధతి కాదన్నారు. సెంట్రింగ్ కార్మికులు కోరుతున్న విధంగా ఫీట్‌కు రూ.50 చొప్పున చెల్లించే పరిస్థితి ఏర్పడితే సామాన్య గృహ యజమానులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించుకునే క్రమంలో ఇతర వర్గాలపై విమర్శలు చేయడం తగదని సూచించారు. ఈ నెల 8న బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహించనున్న తాపీ మేస్త్రీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేసేందుకు తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని గుంజి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులు, గౌరవ పరిరక్షణ కోసం చేపట్టే ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల కార్మికులు సంఘీభావం ప్రకటించాలని కోరారు. ఈ ధర్నాలో యూనియన్ నాయకులు గాంధీ, గోవిందరావు, ధర్మారావు, నరసింహ, ఆంజనేయులు, ఉపేందర్, మిన్న, సతీష్, కోటేశ్వరరావు, మనీ, ధర్మరాజు, దుర్గారావు, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యకు జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026లో మరో అద్భుత విజయగాథ



**హైదరాబాద్**
దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 పరీక్షలో శ్రీచైతన్య విద్యాసంస్థలు మరోసారి తమ అపూర్వ ప్రతిభను చాటుకున్నాయి. నేడు విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాల్లో సౌతిండియా నెం.1 శ్రీచైతన్యయే ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 4వ ర్యాంక్ వీశీఫ్త్రథ్ ూూ – ుు చీశీ. 266152016, తెలంగాణ బెస్ట్ ర్యాంక్ శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థిదే. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 5వ ర్యాంక్ వీ. చీూ+ూ ూూనాూ=–ూనాూ – ుు. చీశీ. 266145246, ఆంధ్రప్రదేశ్ బెస్ట్ ర్యాంక్ శ్రీచైతన్య విద్యార్థిదే. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10వ ర్యాంక్ ణూ=ూని ూ×ఖఖూ – ుు. చీశీ. 262105093 (ఖ్రూ)తో పాటు టాప్ 10 లోపు 3 ర్యాంకులు, టాప్ 100లోపు 4, 9, 10, 17, 21, 26, 28, 30, 31, 36, 37, 38, 40, 41, 44, 45, 52, 56, 59, 62, 64, 66, 67, 72, 73, 74, 79, 81, 87, 91, 92, 93, 95, 98, 99 ర్యాంకులతో టాప్ 100లో 35కు పైగా ర్యాంకులు, అలాగే టాప్ 1000లో 196కు పైగా ర్యాంకులు సాధించి తమ ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించారు. ఇదే విజయ పరంపరను కొనసాగిస్తూ, జేఈఈ మెయిన్ 2026లో కూడా శ్రీచైతన్య విద్యార్థులు 300/300 పరిపూర్ణ మార్కులతో రెండు ఆలిండియా 1వ ర్యాంకులను సాధించారు. అదేవిధంగా టాప్ 100లో 27 ర్యాంకులు, టాప్ 1000లో 166 ర్యాంకులు సాధించి అసాధారణ ప్రతిభను కనబరిచారు. ఈ అద్భుత విజయాల సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకాడెమిక్ డైరెక్టర్ ఛ సీఈఓ సుష్మ బొప్పన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు పరిపాలనా సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "శ్రీచైతన్యలో అమలు చేస్తున్న వినూత్నమైన పరిశోధనాధారిత శాస్త్రీయ విద్యా కార్యక్రమాలు, అత్యున్నత స్థాయి అకాడెమిక్ ప్రణాళికలు, విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం మరియు పరిపాలనా బృందం సమిష్టి కృషి ఫలితంగానే ఈ అద్భుత విజయాలు సాధ్యమయ్యాయి. జేఈఈ మెయిన్ మరియు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో వరుసగా సాధిస్తున్న ఈ అసాధారణ ఫలితాలు మా విద్యా విధానాల ప్రభావాన్ని, నాణ్యతను మరియు నిరంతర శ్రేష్ఠత సాధనను ప్రతిబింబిస్తున్నాయి" అని పేర్కొన్నారు. ××ు మద్రాస్ జోన్‌లో టాప్ 500 లోపు 50% పైగా ర్యాంకులు శ్రీ చైతన్యనే కైవశం చేసుకుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. భారతదేశంలో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల రంగంలో శ్రీచైతన్య మరోసారి తన అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అత్యుత్తమ ఫలితాలతో విజయపథంలో ముందుకు సాగుతోందని ఆమె తెలిపారు. శ్రీ చైతన్య గ్రూప్ గురించి 1986లో ప్రారంభమైన శ్రీచైతన్య గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, గుజరాత్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఒరిస్సా మరియు అస్సాం అంతటా విస్తరించి 900 శాఖలతో, 9 లక్షల మందికి పైగా విద్యార్థులకు సేవలు అందిస్తోంది మరియు జీజుజు మరియు చీజుజు మరియు టాప్ నుండి 100 పర్సంటైల్ ర్యాంక్ హటరీల్డర్లను మరియు ఆలిండియా టాప్ ర్యాంకర్లను అందిస్తుంది. నాలుగు దశాబ్దాల్లో శ్రీచైతన్య ఆసియాలోనే అతిపెద్ద విద్యా సంస్థగా అవతరించింది.

## తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: మల్లెల నర్సింగరావు




**ఉప్పల్,, జూన్ 2 (సాక్ష్యం):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాచారం భవాని నగర్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అనేది అనేక మంది అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా ఏర్పడిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే అమరవీరులకు నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. యువత తెలంగాణ ఉద్యమ చరిత్రను తెలుసుకుని, రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, బి. రవీందర్ రెడ్డి, కాటేపల్లి రవీందర్ రెడ్డి, మల్కా ప్రకాష్, నవీన్, వెంకటేష్, చిల్ల అశోక్, రవికాంత్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తార్నాకలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న బీఆర్ఎస్ నాయకులు




**సికింద్రాబాద్, జూన్ 2 (సాక్ష్యం):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తార్నాక సండే మార్కెట్ ప్రాంతంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు జింకల మల్లేష్ మాట్లాడుతూ, దశాబ్దాల పోరాటం, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం, ఉద్యమకారుల అంకితభావం తెలంగాణ సాధనలో కీలకపాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. అమరవీరుల ఆశయాలను సాకారం చేసేందుకు సమాజంలోని అన్ని వర్గాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాలనీ వాసులు, ఆటో కార్మికులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామ్, బంగారి సాయికుమార్, జోగు రాకేష్, జోగు బిక్షపతి, గుర్రం హరీష్, గంగాధరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ నినాదాలతో ప్రాంతమంతా మార్మోగగా, కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## నాచారంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉప్పల్, జూన్ 2 (సాక్ష్యం):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పుర స్కరించుకుని నాచారం డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వ ర్యంలో సోమవారం ఘనంగా వేడు కలు నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు కొమ్మగళ్ళ నవీన్ కుమార్ అధ్యక్షతన, బీజేపీ నాయకుడు రాగిరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి తెలంగాణ వాసి బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అమరవీరులకు నిజమైన నివాళి అవుతుందని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, భవన నిర్మాణ కార్మికుల సంఘం ప్రతినిధులు, పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బేకరీ రవీందర్ రెడ్డి, మల్లెల నర్సింగరావు, కాటేపల్లి రవీందర్ రెడ్డి, మల్కా ప్రకాష్, అభిషేక్ గౌడ్, చిల్లా అశోక్, పాదం వెంకటేష్, ఆర్కే నాయుడు, వీర ప్రతాప్ రెడ్డి, చంద్రమౌళి, ఆనంద్ కుమార్, వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, బాలరాజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. హెడ్డైన్: తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలి నాచారంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

## ఎలకుర్తి గ్రామ పంచాయతీలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### – అమరవీరుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం: సర్పంచ్ దేవప్రసాద్






**మెదక్ జిల్లా, టేక్మాల్, జూన్ 2 (సాక్ష్యం న్యూస్):-**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలకుర్తి గ్రామ పంచాయతీలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ దేవప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించి, అంగన్‌వాడీ టీచర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల రంగాల్లో విశేష పురోగతి సాధించిందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ సత్యనారాయణ, వార్డు సభ్యులు, గౌండ్ల జ్యోతి యాదగౌడ్, కుర్తి మహేష్ రెడ్డి, షాదుల్, ప్రేమిలా, సీనియర్ నాయకులు కందిపల్లి మానయ్య, మాజీ సర్పంచ్ శ్వేత చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు గౌండ్ల యాదగౌడ్, సిహెచ్ చంద్రయ్య, సారా కిష్టయ్య, సిద్ధిరామా గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం. మోహన్, సారా జగదీశ్, సారా యాదయ్య, రాంచందర్ రెడ్డి, వేముల రాజు, ఎర్రోళ్ల నాగేష్, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, పద్మ, బిల్క్ సుభాను, ఆశ కార్యకర్తలు గౌండ్ల శారద, ఎం. సంతోష తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## కేటీఆర్ రాకతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం: యాదగిరి



**సికింద్రాబాద్, జూన్ 2 (సాక్ష్యం):**
బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకు నిర్వహిస్తున్న పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ వార్డు మెంబర్ పి.యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం సితాఫలమండిలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టి. రామారావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వ నమోదు ప్రక్రియ, సంస్థాగత బలోపేతంపై కేటీఆర్ కార్యకర్తలకు మార్గనిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఈ సమావేశం కీలకంగా నిలవనుందని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యకర్తల కృషి, అంకితభావమే పార్టీకి బలమని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. రానున్న రోజుల్లో పార్టీ మరింత శక్తివంతంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఈ సమావేశం దోహదపడుతుందని యాదగిరి తెలిపారు.

## ఉపాధ్యాయుల కృషికి ప్రతిఫలం

### – బాసరలో ఎలకుర్తి పాఠశాల విద్యార్థుల సత్తా!




**మెదక్ జిల్లా, టేక్మాల్, జూన్ 2 (సాక్ష్యం న్యూస్):-**
ప్రభుత్వ పాఠశాలలు కూడా కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోవని మరోసారి ఎలకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిరూపించింది. పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు -- కళ్యాణ్ కుమార్, సాయి నిహాల్, రాధిక, అమ్రా, ప్రవల్లిక, సుప్రియ ప్రతిష్ఠాత్మక బాసర ××ులో ప్రవేశాలకు ఎంపిక కావడం గ్రామానికి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. విద్యార్థుల ఈ విజయానికి ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం చేసిన నిరంతర కృషి, ప్రత్యేక శిక్షణ, ప్రణాళికాబద్ధమైన బోధన ప్రధాన కారణమని గ్రామస్థులు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ఉపాధ్యాయులు రమేష్ (ఫిజికల్ సైన్స్), నరేష్ (గణితం), సిద్ధార్థ (గణితం), శేఖర్ (ఇంగ్లీష్), నమీర్ అలీ (హిందీ), గోపాల్ రెడ్డి (బయోలాజికల్ సైన్స్), శాంసన్ రెడ్డి (సాంఘిక శాస్త్రం), అరుణ (తెలుగు), శ్రీవిద్య (పీఈటీ) విశేష కృషి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ విజయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఉపాధ్యాయులను ఘనంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా రాష్ట్ర స్థాయి విద్యాసంస్థల్లో సీట్లు సాధించడం పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. "ఆరుగురు విద్యార్థులు బాసర ××ులో ఎంపిక కావడం వెనుక ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి నాయకత్వం, ఉపాధ్యాయుల సమిష్టి కృషి, విద్యార్థుల పట్టుదలే విజయ రహస్యం" అని పలువురు గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు కొనియాడారు. ఎలకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సాధించిన ఈ ఘనత మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ విజయాన్ని గుర్తుచేసుకోవడం మరింత ప్రత్యేకతను సంతరించుకుందని పేర్కొన్నారు.



## ఆవిర్భావ వేడుకలకు వేదికగా శేరిపల్లి ప్రాథమిక పాఠశాల

అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలి – దేశభక్తి, రాష్ట్రాభిమానాన్ని చాటిన ఉపాధ్యాయులు

**మెదక్ జిల్లా, టేక్మాల్,జూన్ 2, (సాక్ష్యం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టేక్మాల్ మండలం శేరిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణ జాతీయ జెండాను ఎగురావేసి దేశభక్తి నినాదాలతో మార్మోగింది. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రాభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో విద్య, సాగు, సంక్షేమం, ఉపాధి రంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఉద్యమ స్ఫూర్తిపై ప్రసంగాలు చేసి ఆకట్టుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు నరేష్ , రాజశేఖర్ ,లు తెలంగాణ ఉద్యమ విశిష్టత, రాష్ట్ర అభివృద్ధి, అమరవీరుల సేవల గురించి వివరించారు. దేశభక్తి గీతాలు ఆలపించి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



## పుష్కర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అక్షర లక్ష గాయత్రి జప యజ్ఞం

**హైదరాబాద్, జూన్ 2 (సాక్ష్యం):** పుష్కర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర గాయత్రి ఉ పాసన సంస్థ ఆధ్వర్యంలో కొత్తపేటలోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో "అక్షర లక్ష గాయత్రి జప యజ్ఞం" భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు మహావాది వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా జప యజ్ఞంలో వేద పండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.లోకక్షేమం, దేశ రక్షణ, ప్రజల శాంతి సౌభాగ్యాల కోసం నిర్వహించిన ఈ జప యజ్ఞంలో గాయత్రి మంత్రంలోని 24 అక్షరాలకు ఒక్కో అక్షరానికి లక్ష జపాలు చొప్పున మొత్తం 24 లక్షల గాయత్రి జపాలను సమర్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ జుట్టుకొండ, ట్రెజరర్ పుట్ట రవీందర్, మాజీ కార్యదర్శి గంగాధర్‌లను, గాయత్రి జపంలో విశేష సేవలందించిన వేదమూర్తులు గాడిచర్ల మోహన్‌రావు, మరుపాక ప్రసాద్, కుచులకంటి నారాయణరావులను శాలువాలతో సత్కరించి సన్మానించారు.అనంతరం మహావాది వినోద్ కుమార్ మాట్లాడుతూ, "గయాన్ త్రాయతే ఇతి గాయత్రి" అనే వేద వాక్యానికి అనుగుణంగా గాయత్రి మంత్రం మానవాళికి ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదిస్తుందని అన్నారు. ఉపనయనం పొందిన ప్రతి ద్విజుడు గాయత్రి జప యజ్ఞంలో పాల్గొని దేశ రక్షణకు ఆధ్యాత్మిక సైనికుడిగా మారాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా భక్తులు "జై తెలంగాణ", "జై గాయత్రి", "జై శ్రీరామ్", "జై హనుమాన్" నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మారుమోగించారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**ఏటూరునాగారం, మే 02, (సాక్ష్యం) :** ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు బీఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు సునిల్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మంగళవారం జరుపుకున్న ఈ వేడుకలలో తెలంగాణ పోరాట నాయకులు పలువురు పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ సాధన కై తాము పడిని కష్టాన్ని వివరించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసుకుని రాష్ట్ర ఆవిర్భవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు తుమ్మ మల్లారెడ్డి, సర్దార్ పాష, కర్ర రవిందర్, కూనురు అశోక్, పార్టీ నాయకులు కోనేరు నగేష్, కాత యాధగిరి, దడిగల సమ్మయ్య, బాబా, గండపల్లి నర్సయ్య, తాల్లపల్లి వెంకటస్వామి, మొగిళి, మోహన్, మహిళా నాయకురాళ్లు తూరం పద్మ, అంతటి విజయ, స్వరూప, లక్ష్మీ కార్యకర్తలు, తెలంగాణ అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

– అమరుల త్యాగ ఫలం మన తెలంగాణ – 60 ఏళ్ల కల 12 ఏళ్ల పండుగ


**రాయపర్తి, జూన్ 2(సాక్ష్యం):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయపర్తి మండల కేంద్రంలో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు. బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ ఆధ్వర్యంలో రాయపర్తి మండల కేంద్రం లో గల అమరవీరుల స్తూపం వద్ద జాతీయ జెండా ఎగురావేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్బంగా పలువురు ప్రసంగించారు. 60 ఏళ్ళ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు ఇది అని తెలంగాణ ప్రజలు పండుగ చేసుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర సిద్ధికై తమ ప్రాణాలను తృణప్రాయంగా అంకితమిచ్చిన అమరవీరులను స్మరిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు , మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మాజీ సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

– ఏటూరునాగారం అటవీశాఖ

**ఏటూరునాగారం, జూన్ 02, (సాక్ష్యం) :** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా ఏటూరునాగారం దక్షిణ విబాగం అటవీశాఖ అధికారులు పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. మంగళవారం చేపట్టిన ఈ కార్యక్రమం దక్షిణ విబాగ అటవీ క్షేత్ర అధికారి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, అడవులు సంవృద్ధిగా ఉంటేనే మానవాళి మనుగడ ఉంటుందన్నారు. అనంతరం తమ సిబ్బందితో కలిసి ఏటూరునాగారం చెక్ పోస్ట్ నుండి చిన్నబోయినపల్లి వరకు సుమారు 5 కి.మీ ల మేర అటవీ ప్రాంతంలో ప్రయాణికులు, వాహన దారులు పాడేసిన ప్లాస్టిక్ కవర్స్, బాటిల్స్ సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో రెహమాన్ తో పాటు డీఆర్వో రమేష్, నారాయణ, సెక్షన్ ఆఫీసర్లు బాలాజీ, శోభారాణి, బీట్ ఆఫీసర్లు ఏ దయానంద్, పవన్, రాజేష్, దిలీప్ మోహన్, కే రాజేష్, శ్రీనాథ్, వినోద్, శాలిని, అనుష, ప్రతిభ, జ్యోత్స్న, బేస్ క్యాంప్ సిబ్బంది సాంబయ్య, ప్రశాంత్, మహేష్, బిక్షపతి, హరీష్ లు పాల్గొన్నారు.



## టాస్కా మల్కాజిగిరి సర్కిల్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా అచ్యుతరావు ఏకగ్రీవ ఎన్నిక

**హైదరాబాద్,జూన్ 2 (సాక్ష్యం):** టాస్కా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ కమిటీ సభ్యుల సమావేశం బుధవారం మౌలాలిలోని జవహర్ నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా శాఖ అధ్యక్షులు రామచంద్ర మూర్తి అధ్యక్షత వహించగా, టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టాస్కా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఎస్.ఎన్. చౌదరి, రాష్ట్ర కార్యదర్శి జి. కాశిరెడ్డి, జవహర్ నగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి. ముత్యం రెడ్డి, జవహర్ నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు సి.హెచ్. నారాయణ పాల్గొని సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్య అతిథి పి. నరసింహారావు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అందరూ సంఘటితంగా ఉండి తమ హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టాస్కా సంస్థ అభివృద్ధికి ప్రతి సభ్యుడు తన వంతు సహకారం అందించాలని కోరారు.అనంతరం టాస్కా రాష్ట్ర సహాయ కోశాధికారి ఎం.వి. ప్రేమ్ కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి మల్కాజిగిరి సర్కిల్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో ఎన్. అచ్యుతరావు అధ్యక్షుడిగా, రాందాస్ ఉపాధ్యక్షుడిగా, పి.ఆర్. శివరామ్ ప్రధాన కార్యదర్శిగా, దుర్గాప్రసాద్ ఉప కార్యదర్శిగా, శేషు కుమార్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సత్యనారాయణ, బాల్ రెడ్డి, వి.ఎస్.ఆర్. శర్మ, హంసరాజ్, ఎం. నాగేశ్వరరావు, విష్ణు కుమార్ తదితరులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నరసింహారావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎన్. అచ్యుతరావు మాట్లాడుతూ మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమం చివరలో డి. వేణుగోపాలరావు వందన సమర్పణ చేయగా, జాతీయ గీతాలాపనతో సమావేశం ముగిసింది.



## గ్రామసభల విజయమే ప్రజాపాలన లక్ష్యం

- జూన్ 4, 6, 8, 10 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభలు
- ప్రజా భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత అవగాహన
- అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా, టేక్మాల్, జూన్ 2 (సాక్ష్యం న్యూస్):-** ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేయడంతో పాటు గ్రామాభివృద్ధిలో ప్రత్యక్ష ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా పర్యావరణ వారోత్సవాలతో పాటు గ్రామసభల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజల్లో ప్రజాస్వామ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు గ్రామసభలు కీలక వేదికలుగా నిలవాలని పేర్కొన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (రా×=), పంటల మార్పిడి, వర్షాకాల సన్నద్ధత, మొక్కల పెంపకం, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.







అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామసభలను విజయవంతం చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, రోడ్డు భద్రత, రైతులకు పంటల మార్పిడి, సన్నరకం వరి సాగు, పరిశుభ్రత, ఇంకుడు గుంతల ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, డీపీఓ యాదయ్య, వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, డీఎస్పీలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

– జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హనుమకొండ 2 జూన్ (సాక్ష్యం)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం అత్యంత వైభవంగా, నిర్వహించబడ్డాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ఉ పౌరసంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతి, ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను వివరిస్తూ మంత్రి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నగర ప్రముఖులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం**

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించి వారి సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాకారులు, విద్యార్థులు తమ ప్రతిభతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించిన శాఖల ప్రదర్శనలు**



జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేశారు. డీఆర్‌డీఏ, మెప్మా, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, టీజీఎస్‌సీఓ, గృహ నిర్మాణ శాఖ, ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ, పశుసంవర్ధక శాఖల స్టాళ్లను మంత్రి సందర్శించి శాఖల కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులు కూడా ప్రదర్శనలను పరిశీలించారు.

**ప్రతిభకు ప్రశంసలు**

ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి తెలంగాణ పోలీసు సేవా





పతకాలను, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మంత్రి అందజేసి అభినందించారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ రవి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అదాలత్ సర్కిల్‌లో గల తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాల పునాదులపై సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రతి పౌరుడిలో ఆత్మగౌరవాన్ని, బాధ్యతను పెంపొందించే సందర్భంగా నిలవాలని, రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



## తెలంగాణ పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**హనుమకొండ 2 జూన్(సాక్ష్యం)**
తెలంగాణ పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ వరంగల్ హంటర్ రోడ్, హనుమకొండలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని అధ్యక్షుడు బిట్ల వెంకటేశ్వర్లు ఎగురవేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి గుండు కామేశ్వరావు మాట్లాడుతూ... ఎందరో ఉద్యమకారులు, అమరవీరుల త్యాగాలు, అవిశ్రాంత పోరాటమే మన తెలంగాణ అని, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలు నెరవేరేవిదంగా ప్రతి ఒక్కరూ



పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిట్ల వెంకటేశ్వర్లు, పడాల సోమయ్య, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమ్మ పండుగ వేడుకలు

### – ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపటి శ్రీనివాస్

**రాయపర్తి, జూన్ 2(సాక్ష్యం):**
రాయపర్తి మండలం జెతురం తండాలో ఘనంగా దుర్గమ్మ పండుగ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు కోరిక మేరకు మాజీ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి దుర్గమ్మ పండుగ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, గ్రామ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్, సంకినేని



ఎల్లస్వామి, శివ కుమార్, చందు లక్మన్ స్థానిక నాయకులు అయిన భోజ్య నాయక్, శ్రీనివాస్ నాయక్, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## "తెలంగాణ రైజింగ్-2047తో మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి పథంలో దూసుకెళ్తాం"

### – మంత్రి జూపల్లి కృష్ణారావు



**మహబూబ్‌నగర్, జూన్ 2 (సాక్ష్యం బ్యూరో):**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన



మంత్రి, ప్రజలను, అధికారులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలు, అమరుల త్యాగాల ఫలితంగానే ఏర్పడిందని మంత్రి పేర్కొన్నారు. 2014 జూన్ 2న అవతరించిన తెలంగాణ నేటితో 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటోందని, ఇది ప్రతి తెలంగాణ వాసి గర్వించాల్సిన రోజు అని అన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు అభినందనలు తెలియజేస్తూ, అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో "తెలంగాణ రైజింగ్--2047" విజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన లక్ష్యాలతో ముందుకు సాగుతోందని చెప్పారు. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న మంత్రి, అభయహస్తం పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 3.39 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసి రూ.163 కోట్లకు పైగా ఆదా చేసుకున్నారని వెల్లడించారు. గృహజ్యోతి పథకం ద్వారా 1.36 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా లక్షలాది మహిళలకు ఉపశమనం కల్పిస్తున్నామని చెప్పారు. చేయూత పింఛన్లు, ఇందిరా మహిళా శక్తి, స్త్రీనిధి రుణాలు, మహిళా క్యాంటీన్లు, మహిళా బస్సుల వంటి కార్యక్రమాలు మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడుతున్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో మొదటి విడతలో 11,035 ఇళ్లను మంజూరు చేశామని, వేలాది ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2 వేల ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతు భరోసా, సన్నవడ్ల బోనస్, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో వేలాది మంది రైతుల నుంచి లక్షల



మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేశామని పేర్కొన్నారు. భూ భారతి చట్టం--2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని, "భూ భారతి" పోర్టల్ ద్వారా పారదర్శక సేవలు అందిస్తున్నామని అన్నారు. ఉద్యాన, సూక్ష్మ సేద్య, ఆయిల్ పామ్ సాగుకు భారీ రాయితీలు అందిస్తున్నామని చెప్పారు. వైద్య రంగంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వేలాది మందికి ఉచిత వైద్యం అందిస్తున్నామని, ప్రజలందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. విద్యారంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, త్వరలో మహబూబ్‌నగర్‌లో కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల కోసం జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నామని, వారానికి మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు గ్రామాలకు తాగునీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో రహదారులు, కోర్టు భవనాలు, పర్యాటక ప్రాజెక్టులు, పరిశ్రమలు, పురపాలక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఉద్యోగ మేళాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చివరిగా జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, వైద్యులు, పారిశుద్ధ్య కార్మికులు, మీడియా ప్రతినిధులకు మంత్రి జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు అందరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు.
**"జై హింద్" నినాదంతో తన ప్రసంగాన్ని ముగించారు.**

## డీసీసీ భవన్‌లో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన పతాకావిష్కరణ, సీనియర్ నాయకులకు ఘన సన్మానం

### – ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హనుమకొండ 2 జూన్(సాక్ష్యం)**
హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన డీసీసీ భవనంలో తెలంగాణ రాష్ట్ర 13వ అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్.నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మరియు పిసిసి సభ్యులు, ముఖ్య అతిథులుగా విచ్చేసి పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని శు



భాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన సీనియర్ సిటిజెన్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించి



గౌరవించారు. సన్మానం పొందిన వారిలో ప్రముఖ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రావుల నరసింహ రెడ్డి, తక్కళ్ళపల్లి అశోక్ రావు, గొట్టిముక్కుల రత్నాకర్ రెడ్డి, హనుమకొండ



రాజేందర్, మహమూద్ అలీ, చిదిరాల సుధాకర్ రెడ్డి, నల్లతీగల ఎల్లయ్య, తదితరులు ఉన్నారు. ఈ వేడుకల్లో టీపీసీసీ ప్రతినిధులు, వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పిసిసిఎస్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గాల ముఖ్య నాయకులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

### – ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, జూన్ 2(సాక్ష్యం):**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర వీరులను స్మరించుకుంటూ తెలంగాణ ఉద్యమకారులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యం లో శాలువాలతో ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ కమిటీ చైర్మన్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమరుల త్యాగాల పునాదులపై నిర్మించిన మన తెలంగాణ నేడు దేశానికే దిక్సూచిగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారులు అయిన పనికిర మల్లయ్య, మునవత్ నరసింహ నాయక్, రంగు కుమార్ గౌడ్, కర్ర రవీందర్



రెడ్డి, బొడ్డు రంగయ్య, ఎలమంచ శ్రీనివాస రెడ్డి, బెల్లి పెద్దపురం, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, బొమ్మర వీరస్వామి, అనంతుల కృష్ణారెడ్డి, దేదావత్ వెంకన్న, వలబోజు హరిప్రసాద్, తోట నర్సింగం, తాళ్లపల్లి శాంతమ్మ, చిలుముల యాకయ్య, డాక్టర్ నారాయణ, చిన్నపాక యాకయ్య, టి రాజు, అలగోజు వేణు, కొనకటి రాఘవులు, సరికొండ యాకుబ్ రెడ్డి, బానోతు రవి, కుక్కల, సంపత్, పెండోట సత్యం, గుగులోత్ చందు నాయక్, బోయిని కొమరయ్య, గోలి చంద్రారెడ్డి, ఎండి గుంశావళి, రామ్మోహన చారి, బైరి యాకయ్య లను ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో సమన్వయ కమిటీ సభ్యులు అయిన రాయపర్తి మాజీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మాజీ సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాదల్లలో 'రుద్రమ' బ్రాండ్‌తో తెలంగాణ మహిళా ఆత్మగౌరవానికి కొత్త అధ్యాయం

- మహిళల ఆర్థిక స్వావలంబనకు స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ప్రారంభం
- నాణ్యమైన ఉత్పత్తులతో 'రుద్రమ' బ్రాండ్‌కు దేశవ్యాప్త గుర్తింపు తీసుకురావాలి
- మహిళల ఆర్థిక సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది

**హనుమకొండ, పరకాల 2 జూన్(సాక్ష్యం)**
పరకాల మండలం ల్యాదేళ్ల గ్రామంలో మహిళా శక్తి వారోత్సవాల సందర్భంగా పరకాల స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ప్రారంభోత్సవం మరియు ఎస్ హెచ్ జి వివో, వర్క్ షెడ్, జీ ఎం డైరీ మరియు సమావేశ మందిరము భవనములకు వీ హబ్ సీఈవో సీతా పల్లాచోల్ల తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళా సమైక్య సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...ల్యాదల్లలో రుద్రమ బ్రాండ్ తో తెలంగాణ మహిళా ఆత్మగౌరవం పేరుతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పరకాల స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ను ప్రారంభించుకోవడం గర్వకారణంగా ఉంది అన్నారు. ఈ ల్యాదల్లలో డైరీ ఎప్పుడు ఎప్పుడు ప్రారంభిస్తామనీ ఎదురు చూసిన రోజు ఈ రోజుతో నెరవేరింది. "రుద్రమబ్రాండ్" తెలంగాణ మహిళల ఆర్థిక స్వాలంబన ఆత్మగౌరవం పెంచుతుంది. ల్యాదల్ల గ్రామంలో



మహిళల కోసం ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఏర్పాటు చేయబడింది. స్థానిక యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం మరియు వీ-హబ్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం మరియు స్థానికంగా చిన్న తరహా తయారీ



యూనిట్లలో ఉపాధి అవకాశాలు కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ ప్రాజెక్టును వీ హబ్ (తెలంగాణ మహిళా పారిశ్రామికవేత్తల హబ్) మరియు స్థానిక జిల్లా యంత్రాంగం సంయుక్తంగా నిర్వహిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న 'మహిళా శక్తి' వారోత్సవాల సందర్భంగా ప్రారంభించుకోవడం సంతోషకరమని, మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతకు ప్రతీకగా నిలుస్తున్నాయని, స్వయం సహాయక సంఘాలను పటిష్టం చేయడం, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం అన్నారు. వి హబ్ ను మరియు జిల్లా యంత్రాగాన్ని మనస్పూర్తిగా అభినందిస్తు, మా బాధ్యతలను మేము



నిర్వర్తించాము ఇక్కడ ఇచ్చే శిక్షణ తో నాణ్యతతో కూడిన ఉత్పత్తులను తయారుచేసి రుద్రమ బ్రాండుకు దేశవ్యాప్తంగా పేరు తెచ్చేలా మహిళలు కృషిచేయాలని మా నమ్మకాన్ని నిలబెట్టాలని, మహిళా సోదరిమణులలో కమిట్ మెంట్ తో పనిచేసే శక్తి ఉన్నదని, ఎన్ని అడ్డంకులు వచ్చినా వీరోచితం పోరాడిన రాణి రుద్రమ చరిత్రను తిరగరాసేలా ఇక్కడ తయారు చేసే ఉత్పత్తులకు రుద్రమ పేరు పెట్టడం మంచి పరిణామం అని తెలిపారు. అభివృద్ధికి కావలసిన సౌకర్యాలు తాను కల్పిస్తానని మీరు మార్కెటింగ్ పెరిగేలా కృషి చేయాలని మహిళల ఆర్థిక కృషి చేయాలని వీ హబ్ నిర్వాహకులను కోరారు. నిజాయితీ నిబద్ధత పెట్టుబడిగా పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## కొండూరు సమ్మర్ క్యాంప్‌కు పర్యావరణ శిక్షణలో జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారం

### – ఉపాధ్యాయ బృందం కృషి పాఠశాల ప్రగతికి నిదర్శనం – గ్రామ సర్పంచ్ రాయిని యాకన్న

**రాయపర్తి, జూన్ 2(సాక్ష్యం):**
రాయపర్తి మండలం కొండూరు పీఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ సమ్మర్ క్యాంప్ గా గుర్తింపు రావడం అభినంద నియమని గ్రామ సర్పంచ్ రాయిని యాకన్నఅన్నారు. జడ్పిహెచ్ఎస్ కొండూరు పాఠశాలకు జిల్లా స్థాయిలో ఉత్తమ సమ్మర్ క్యాంప్ గా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారు ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్, ఏఎంఓ సుజన తేజ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కొణతం పద్మలత కి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. పీఎంశ్రీ పథకం కింద వేసవి సెలవుల సందర్భంగా 15 రోజుల పాటు కొండూరు పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు వివిధ ఆటలు, యోగా, చిత్రలేఖనం, నృత్యాలు, క్రాఫ్ట్ కళలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, కిచెన్ గార్డెన్ నిర్వహణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, మట్టి విగ్రహాల



తయారీ వంటి పర్యావరణ అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై నృత్య రూపకాలు, మూకాభినయం, ఏకపాత్రాభినయం తదితర కళారూపాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించేట్లుగా శిక్షణ పొందారు. ఈ కార్యక్రమాల అమలులో విశేష ప్రతిభ కనబరిచినందుకు వరంగల్ జిల్లాలోని పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ కొండూర విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాయిని యాకన్న మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం చేస్తున్న కృషిని అభినందించారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ బహుమతులు సాధించడం, పదవ తరగతిలో వరుసగా 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించడంతో పాటు అత్యుత్తమ మార్కులు నమోదు చేయడం పాఠశాల ప్రగతికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాంరెడ్డి, వీవీఆర్ ఆచార్య, సత్యనారాయణ, రఘు, శ్యాం సుందర్, నాగరాజు, స్వామి, శ్రీదేవి, ఉషారాణి, అనితారాణి, బొజ్యా నాయక్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాక్ష్యం



### భూపాలపల్లి పోలీస్ కార్యాలయంలో
## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ - భూపాలపల్లి, జూన్ 2:** భూపాలపల్లి పోలీస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ తెలంగాణ తల్లి



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ అధికారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. రాష్ట్ర అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు సేవలందిస్తుందని తెలిపారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా కఠిన సేవ పథకాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, డిపిఓ సిబ్బంది, ఆర్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా
## తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

**- విభజన హామీలను వెంటనే అమలు చేయాలి - సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ కుమార్**

**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ - భూపాలపల్లి, జూన్ 2 :** విభజన హామీలను వెంటనే అమలు చేయాలి అనీ భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల త్యాగాలు, ప్రజల పోరాటాలు అమరవీరుల బలిదానాల ఫలితంగా ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు జాతీయ స్థాయిలో తొలి మద్దతు ప్రకటించిన పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో సిపిఐ, ప్రజా సంఘాలు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం కీలక పాత్ర పోషించాయని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని



డిమాండ్ చేశారు. తెలంగాణకు నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వల్ల ప్రజలపై తీవ్ర భారం పడుతోందని, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజ్ సతీష్, జిల్లా సమితి సభ్యులు గంగసరపు శ్రీనివాస్, వేముల శ్రీకాంత్, గోలి లావణ్య, భీమనాధుని సత్యనారాయణ, గంప రాజు, యాదగిరి, కంకల గట్టయ్య, బన్నీ, పల్లెర్ల రజిత, ఇటుకల శ్రీలత, పోతుగంటి స్వప్న, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి, జూన్ 2(సాక్ష్యం):** రాయపర్తి మండలంలోని బురహన్ పల్లి (నాను) తండా, జెతురాం తండా గ్రామస్తుల ఆహ్వానం మేరకు నిర్వహించిన దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సాహంలో పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని దుర్గ మాత ను ఎమ్మెల్యే కోరారు. గ్రామాల్లో సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడే ఇలాంటి పండుగలు ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక



ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ బిడ్డకు గర్వకారణం
### - మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

**వర్ధన్నపేట, జూన్ 2(సాక్ష్యం):** రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. వర్ధన్న పేట నియోజకవర్గ కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా నందు ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొన్నారు. మొదట భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని తర్వాత బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన అమరవీరుల సేవలను తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదన్నారు. యువత, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు చేసిన ఉద్యమ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం



ఆవిర్భవించిందని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సుదీర్ఘ తెలంగాణ ఉద్యమంలో ఎందరో అమరుల ప్రాణ త్యాగాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనొచ్చి మళ్ళీ ఆగమవుతున్న నేపథ్యంలో తెలంగాణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్క తెలంగాణ బిడ్డ పునరంకిత మవ్వాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు తుల్ల కుమార్, పట్టణ మాజీ అధ్యక్షులు మధు, కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని

**పాలకుర్తి,జూన్02(సాక్ష్యం):** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరుకృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి పాల్గొని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులతో, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ ఉద్యమ అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల అధ్యక్షులు రాపాక సత్య నారాయణ,గిరగాని కుమారస్వామి, ఏఎంసి ఛైర్పర్సన్ మంజుల నాయక్,యూత్ అధ్యక్షుడు మాదాసు హరీష్,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మహ్మద్ మదార్, యాకాంతరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.



### ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో
## 'నల్ల సూర్యులు' అయిన సింగరేణి కార్మికుల పాత్ర అత్యంత కీలకం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రూప్ 1 ఏజెంట్ తిరుపతి, కేటీకే 5 గని మేనేజర్ రమేష్ - కేటీకే 5 ఇంక్లైన్ ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ విసం రాజేందర్**

**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్- భూపాలపల్లి, జూన్ 2 :** భూపాలపల్లి ఏరియా పరిధిలోని కేటీకే 5 ఇంక్లైన్ గనిపై తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. గని ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి గని అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు, కార్మికులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకల్లో గ్రూప్ 1 ఏజెంట్ తిరుపతి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. గని మేనేజర్ రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గుర్తింపు సంఘం పిట్ సెక్రటరీ విసం రాజేందర్ మాట్లాడుతూ.. "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అన్న



దాశరథి మాటలను స్మరిస్తూ, ఎందరో అమరవీరుల త్యాగాలు, సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో 'నల్ల సూర్యులు' అయిన సింగరేణి కార్మికుల పాత్ర అత్యంత చారిత్రాత్మకమైనదని కొనియాడారు. 2011లో సింగరేణి కార్మికులు చేపట్టిన 35 రోజుల సుదీర్ఘ 'సకల జనుల సమ్మె' దక్షిణ భారతదేశాన్ని చీకట్లోకి నెట్టిందని, గనుల్లో ఒక్క బొగ్గు పెల్లను కూడా తీయకుండా కార్మికులు చేసిన గర్జన ఢిల్లీ పీఠాన్ని కదిలించి పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదానికి బలమైన పునాది వేసిందని గుర్తుచేశారు. 'నో వర్క్-నో పే', 'ఎస్మా' వంటి కఠిన చట్టాల నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా, "ఆకలికైనా తట్టుకుంటాం కానీ ఆత్మగౌరవాన్ని వదులుకోం" అని కార్మికులు రోడ్లపైకి వచ్చారని రాజేందర్ వివరించారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ
### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ - భూపాలపల్లి, జూన్ 2 :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువత ఉపాధి, మహిళా సాధికారత లక్ష్యాలుగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు గౌడ్ , మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ,టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్ నాయక్ , స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో
## పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హనుమకొండ 2 జూన్(సాక్ష్యం)** హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పట్టాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా, రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా హనుమకొండ, వరంగల్





జిల్లాల పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం న్యూ శాయంపేటలో 32 కోట్ల 24 లక్షలతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గతంలో ఇల్లు కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూసిన కుటుంబాలకు నేడు గౌరవప్రదమైన జీవనం అందించేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదని, ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్తుపై భరోసా కల్పించే సాధనమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వాగతించాల్సిన సమయంలో విమర్శలకే పరిమితమవుతున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారం కంటే రాజకీయ లబ్ధిపైనే వారి దృష్టి ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మాటలతో కాదు, చేతలతో పాలన అందిస్తూ పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తోందని స్పష్టం చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం



చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు విశేష ఆదరణ చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ అభివృద్ధి పనులు ఎందుకు నిలిచిపోయాయి..?

**- సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, టూరిజం ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**

**మహబూబ్‌నగర్, జూన్ 2 (సాక్ష్యం బ్యూరో ) :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్మాణం పూర్తికి చేరుకున్న వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, టూరిజం ప్లాజా పనులను మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజలకు ఉపయోగపడే కీలక ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్‌కు తొలి మెడికల్ కాలేజీని తీసుకువచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని పేర్కొన్న ఆయన, పాత ఆస్పత్రి భవనాల్లో కొత్త నిర్మాణాలు చేపట్టి వైద్య వసతులను మెరుగుపరిచామని తెలిపారు. జిల్లాలో కాన్సర్, గుండె, కాలేయ సంబంధిత వ్యాధులతో పేద ప్రజలు తీవ్ర





ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని మంజూరు చేయించామని చెప్పారు. ఆస్పత్రి భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తి చేసి రంగులు వేసే దశ వరకు తీసుకువచ్చామని, ఎన్నికల కోడ్ కారణంగా కొన్ని విభాగాలు ఆలస్యమయ్యాయని తెలిపారు. రూ.500 కోట్లతో అవసరమైన వైద్య పరికరాలు కొనుగోలు చేసి సేవలు ప్రారంభిస్తారని భావించామని, కానీ ఇప్పటికీ ఆస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడం బాధాకరమన్నారు. ఈ ఆస్పత్రి ద్వారా ఐదు నుంచి ఆరు జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రాణాపాయ పరిస్థితుల్లో హైదరాబాద్ వెళ్లే అవసరం తగ్గుతుందని అన్నారు. వెంటనే టెండర్లు పిలిచి వైద్య పరికరాలు ఏర్పాటు చేసి సూపర్ స్పెషాలిటీ సేవలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేవలం రిబ్బన్ కట్టడం, శిలాఫలకాలు ఆవిష్కరించడం కాకుండా ప్రజలకు సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సోమశిల, ఈగలపెంట, మన్ననూరు, జోగులాంబ ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేసిందని తెలిపారు. సోమశిలలో ప్రస్తుతం ముఖ్యమంత్రి బస చేస్తున్నారని తెలిసిందని, అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పక్కనే నిర్మిస్తున్న టూరిజం ప్లాజా ద్వారా రోగుల బంధువులకు వసతి సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. కన్వెన్షన్ సెంటర్‌తో కూడిన ఈ ప్రాజెక్టు పనులు 2023 ఎన్నికల నాటికి ఎలా ఉన్నాయో ఇప్పటికీ అలాగే ఉన్నాయని విమర్శించారు. ఫైళ్లను తెప్పించి కాంట్రాక్టర్లతో మాట్లాడి వెంటనే పనులు పునఃప్రారంభించాలని కోరారు. మన్యంకొండ రోప్‌వే, హరిత హోటల్, ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనులు కూడా మధ్యలోనే ఆగిపోయాయని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద నెక్లెస్ రోడ్, ఉమెన్స్ పార్క్, ఫుడ్ కోర్టు, సైకిల్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, మ్యూజికల్ నైట్ వేదిక వంటి సదుపాయాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కులవృత్తుల అభివృద్ధి కోసం నిర్మించిన శిల్పారామం మూసివేయడం, చిల్డ్రన్స్ అమ్యూజ్‌మెంట్ పార్క్ పనులు నిలిపివేయడం దురదృష్టకరమన్నారు. అభివృద్ధి ప్రాజెక్టులను రాజకీయాలకు అతీతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్



రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, పలువురు సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతులమీదుగా... సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పాలకుర్తి జూన్ 02(సాక్ష్యం): పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి



చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 99 మంది లబ్ధిదారులకు రూ.37 లక్షల 17 వేల 600 రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా మారిందన్నారు. వైద్య చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.
ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని, సీ.ఎం సహాయనిధి ద్వారా అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందన్నారు. లబ్ధిదారులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య సమస్యల నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మరియు తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి తండాలో రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు

కోదాడ జూన్ 02 (సాక్ష్యం) తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కూచిపూడి తండా గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ



పాలకవర్గ సభ్యులు, యువకులు, పిల్లలు, గ్రామ పెద్దలు, మహిళలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అమ్మ ఆదర్శషా చేర్మెన్ పాల్గొన్నారు. గ్రామ కార్యదర్శి, సర్పంచ్ హాజీ నాయక్ గారు, ఉప సర్పంచ్ సీత మహాలక్షి కుమారస్వామి గారి ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## నీళ్లు పోసి నిరసన తెలిపిన పర్యావరణ ప్రేమికులు

కోదాడ జూన్ 02, (సాక్ష్యం) పట్టణంలోని రోడ్ల మధ్యలో ఉన్న డివైడర్లపై గల మొక్కలకు మున్సిపల్ సిబ్బంది నీళ్లు పోయికపోవడంతో ఎండిపోయే దశకు చేరుకోవడంతో పర్యావరణ



ప్రేమికులు కొల్లు లక్ష్మీనారాయణ తదితరులు మంగళవారం నీళ్లు పోసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొల్లు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు స్పందించి డివైడర్లపై ఉన్న మొక్కలకు తరచుగా నీళ్లు పోయడంతో పాటు సంరక్షణ భాధ్యతలు చూడాలని కోరారు. మొద్దునిద్ర వహించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొట్ట కిరణ్, రమేష్ కీట శ్రీనివాస రావు, అన్విత యస్మిత్ , నిహాన్ పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు

## రెడ్లకుంటలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోదాడ జూన్ 02 (సాక్ష్యం) రెడ్లకుంట గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం





అత్యంత వైభవంగా జరిగాయి. సర్పంచ్ పోలంపల్లి కుటుంబరావు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ గారు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లెల ప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగవరపు లక్ష్మణరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కొల్లు నాగలక్ష్మి , స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల నరేష్, గౌరవ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తెలంగాణను దేశంలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దింది బీఆర్ఎస్ : ఆల వెంకటేశ్వర్ రెడ్డి

మహబూబ్‌నగర్, జూన్ 2 ( సాక్ష్యం బ్యూరో ) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భూత్పూర్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ జెండాను మండల అధ్యక్షుడు బసవరాజు గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా "తెలంగాణ వ్యతిరేకుల కుట్రలను చేధిద్దాం.. మన తెలంగాణను రక్షించుకుందాం" అంటూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 14 ఏండ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. కే. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో జరిగిన ఉద్యమంలో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకె



ళ్లామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని ఆయన అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు వాటిని గాలికి వదిలేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తోందని ఆరోపించారు. వరి, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రైతులు పంట పండించేందుకు ఎన్నో కష్టాలు పడితే, అమ్ముకునేందుకు ఇంకా ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వడ్ల కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ రైతులకు అండగా నిలిచి, ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చిందన్నారు. మిల్లర్ల తరుగు దోపిడీని అరికట్టి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం పోరాటం చేయాలని ఆల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో కోర్ డిపెండర్ ( ఏఐ ) ప్రాజెక్ట్ లాంచ్

చౌటుప్పల్ జూన్2 (సాక్ష్యం ) చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల ఆద్వర్యం లో కోలాబోరేషన్ ఈవెంట్ ను మంగళవారం ఘనంగా







నిర్వహించారు. దీనిలో భాగంగా అమెరికా (యూఎస్ఏ)కి చెందిన కోర్ డిఫెండర్ ఏ ఐ సంస్థ తో కలిసి ఉమ్మడిగా నిర్వహించే (ఏఐ)ప్రాజెక్ట్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల చైర్మన్ బండారి మయూర్ రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచం మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద ఆధారపడి ఉందని అన్నారు.కావున ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏఐ ) లైవ్ ప్రాజెక్ట్ లపై గ్లోబల్ స్థాయిలో ప్రాక్టికల్ అనుభవాన్ని, నైపుణ్యాలను పెంపొందించాడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశమని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేసిన విద్యార్థులకు అమెరికా ( యూఎస్ఏ )లో ప్లేస్మెంట్స్, కెరీర్ వృద్ధికి మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలియజేసారు. ఇట్టి ప్రతిష్టాత్మకమైన సంస్థను వినియోగించి గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి పేద విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క నైపుణ్యాలను పెంపొందించడంతో విదేశాల్లో ఉన్నటువంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలను అందరు విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఏ ఐ తోనే విద్యార్థుల భవిష్యత్ ముడిపడి ఉందని,ఇది శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలతో అనుసంధానం మాత్రమేనని తెలిపారు. అనంతరం శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ బండారి మయూరి రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి,సిరిమళ్ళ అరుణ్ కుమార్ తో కలిసి అమెరికాలో కోర్ డిపెండర్ ఏ.ఐ సంస్థను స్థాపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ చెన్నగాని ఆంజనేయులు , అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్ జూన్ 2 (సాక్ష్యం) చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా






నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను కళాశాల చైర్మన్ బండారి మయూరి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ చరిత్ర, రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. జూన్ 2 తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన రోజు. దశాబ్దాల నిరీక్షణ, పోరాటాలు, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశ పటంలో 29వ రాష్ట్రంగా మన తెలంగాణ అవతరించింది. తెలంగాణ ఉద్యమం అనేది కేవలం ఒక రాజకీయ ఉద్యమం కాదు. అది మన నీళ్లు, మన నిధులు, మన నియామకాలు, మన ఆత్మగౌరవం కోసం సాగిన ప్రజా సంకల్పం అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి మహానుభావుల సిద్ధాంతాలు, కవులు-కళాకారుల పాటలు, మేధావుల ఆలోచనలు,విద్యార్థుల బలిదానాలు ఈ ఉద్యమానికి ఊపిరి కోషాయని తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం కాకతీయ విశ్వవిద్యాలయం వేదికలుగా విద్యార్థులు చేసిన పోరాటం దేశ చరిత్రలోనే నిలిచిపోతుంద ని అన్నారు.కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత, గడిచిన ఇన్ని సంవత్సరాలలో మన తెలంగాణ అన్ని రంగాలలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. ఐటీ రంగంలో, వ్యవసాయంలో, పరిశ్రమలలో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటోందని,తెలంగాణ వస్తే చీకటవుతుంది అన్న వారి నోళ్లు మూయిస్తూ నేడు దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ వెలుగుల రాష్ట్రంగా నిలిచిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మారగొని దయాకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చెన్నగోని ఆంజనేయులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కొండపైన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం యాదగిరిగుట్ట దేవస్థాన ప్రాంగణం లో ఘనంగా



వేడుకలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జె భవాని శంకర్ కార్యనిర్వాహణాధికారి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం ఎస్పీఎఫ్ సిబ్బంది ఏర్పాటుచేసిన పెరేడ్ గౌరవ వందనం స్వీకరించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు, ప్రధాన సిద్ధాంతి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కోసం పూజించారు . ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావం అనేది అనేకమంది మహనీయుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సాంస్కృతిక వైభవం మరింత పెరుగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి , అధికారులు, సిబ్బంది, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.



## సామాజిక కార్యకర్త ముసుగులో అసత్య ప్రచారం మానుకోవాలి

### కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు

కోదాడ జూన్ 02, (సాక్ష్యం) సోషల్ మీడియా వేదికగా సామాజిక కార్యకర్త ముసుగులో కోదాడ అభివృద్ధిపై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు రావెల కృష్ణారావు హెచ్చరించారు.. మంగళవారం వారు మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా సామాజిక కార్యకర్త పేరుతో అసత్య ప్రచారం నిర్వహించడం హేమమైన చర్యని అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దంపతులు కోదాడ నియోజకవర్గంలో వేలాది కోట్ల



రూపాయలతో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ వైద్యశాల, కోర్టు భవనం మున్సిపల్ కార్యాలయము, ఇరిగేషన్ కార్యాలయము, బాలాజీ నగర్ లో కేంద్రీయ విద్యాలయం చిలుకూరు మండల పరిధిలో ఇంటికి రేటెడ్ స్కూల్ వ్యవసాయ అవసరాల నిమిత్తం చెక్ డ్యాములు నియోజకవర్గ పరిధిలో డబుల్ రోడ్ల నిర్మాణం మున్సిపల్ పరిధిలో డ్రైనేజీలు సిసి రోడ్లు ఇలా వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరుగుతుంది. ఈ అభివృద్ధి మీకు కనపడక పోగా... కోదాడ మున్సిపాలిటీ పై అసత్య ప్రచారం చేయడం.. మానుకోవాలని హెచ్చరించారు. 50 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి ఇప్పుడు జరుగుతుందని అన్నారు. సోషల్ వర్కర్ ముసుగులో అసత్య ప్రచార నిర్వహిస్తే , పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఫ్రెండ్ కుటుంబానికి 25వేల సహాయం

### దాతృత్వం చాటుకున్న స్నేహితులు

రాయపర్తి, జూన్ 2(సాక్ష్యం): చిన్నప్పటి స్నేహితుడు అకాల మరణం చెందడంతో ఆ కుటుంబానికి చేయూత నిచ్చి దాత్రుత్వం చాటుకున్న తోటి



స్నేహితులను గ్రామస్తులు అభినందిస్తున్నారు. వివరాల్లోకి వెళ్లగా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామనికి చెందిన మండల వెంకటరమణ ఇటీవల అకాల మరణం చెందాడు అదే గ్రామానికి చెందిన చిన్న నాటి స్నేహితులు ఎండి అన్వర్, చిట్యాల అనిల్ కుమార్, సతీష్, యాకుబ్ పాషా, రాజశేఖర్, శ్రీకాంత్, రజాక్, సురేష్, అఖిల్, జెలీల్ అనే స్నేహితులు తల కొన్ని డబ్బులు జమ చేయగా 25వేల రూపాయలు వెంకటరమణ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ వెంకటరమణ మా నుంచి దూరం కావడం మేము జీర్ణించుకోవడ లేదని ఆయనకు మనశాంతి కలిగే విదంగా ఆర్థిక సహాయం అందుచినట్లు తెలిపారు. అంతకు ముందు అకాల మరణం చెందిన వెంకటరమణ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## ఘనంగా చౌటుప్పల్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్ జూన్ 2 (సాక్ష్యం) చౌటుప్పల్ మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్







మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో వీరా భాయి, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో సిఐ మన్మధ కుమార్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సీఐ విజయమోహన్, వ్యవసాయ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ అధికారి నాగరాజు, వి వాయిదా రాజకీయ పార్టీల కార్యాలయాలలో పార్టీ అధ్యక్షులు,తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సాక్ష్యం



# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





యాదగిరిగుట్ట, సాక్ష్యం న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట, ఆలేరు పట్టణాలలో ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో, ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీర్ల అయిలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు..

అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రతి తెలంగాణ పౌరుడికి గర్వకారణ మని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు.ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత, పేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుష్కర్ణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్... యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధన లతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. హనుమంతుడిని సిందూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా అనుబంధ ఆలయమైన పాతగుట్ట లో ఆంజనేయస్వామి వారికి ఆకు పూజ అర్చకులు నిర్వహించారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగు లేదు

### తమతో పోటీకి దిగే ప్రత్యర్థులే లేరు
### రాష్ట్ర అభివృద్ధికి కేబినేట్ జట్టుగా పనిచేస్తోంది
### తామంతా నూరుశాతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం
### ధాన్యం సేకరణ వైఫల్యం మమ్మాటికీ బీజేపిదే
### మీడియాతో డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం,జూన్2(సాక్ష్యం): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై మీడియా దృష్టి పెట్టాలని.. ఓట్ల గల్లంతు కాకుండా చూసుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి ఒక్కరూ సర్ మ్యాపింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తెలంగాణ అవతరణ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులే లేరని వ్యాఖ్యానించారు. రైతు వ్యతిరేక పార్టీ బీజేపీ. పని చేసే పార్టీలకు ప్రచారం అవసరం లేదు. అసెంబ్లీ, ఎంపీ, మున్సిపల్ ఎన్నికల్లో మా సత్తా చూపించాం. జిల్లా పరిషత్ ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్ల కేటాయించే అంశంపై ప్రభుత్వం చాలా బలంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రస్తుత తెలంగాణ మంత్రివర్గం రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక టీమ్‌లా అద్భుతంగా పనిచేస్తోందని డిప్యూటీ సీఎం కొనియాడారు. అందరి లక్ష్యం తెలంగాణ అభివృద్ధి మాత్రమేనని, క్షేత్రస్థాయిలో పనిచేసే పార్టీలకు ఎలాంటి ఆర్భాటపు ప్రచారాలు అవసరం లేదని, ప్రజలకు సేవ చేయడమే తమ మొదటి ప్రాధాన్యతని స్పష్టం చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ , మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుందని గుర్తు చేస్తూ.. ప్రస్తుత ప్రభుత్వ పాలనకు తాను వంద శాతం మార్కులు వేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఇదే ఊపుతో రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికలపై కూడా ప్రభుత్వం త్వరలోనే సరైన నిర్ణయం తీసుకుంటుందని, 2028 లో జరిగే తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ప్రత్యర్థులే ఎవరూ లేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు, రాజకీయ పరిణామాలు , ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా అధికారులు పనిచేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పథకం అత్యంత అద్భుతంగా నడుస్తోందని, ప్రజలందరూ ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఈ పథకం సజావుగా సాగడం కోసం ప్రభుత్వం ప్రతి నెలా 150 కోట్ల నిధులను కేటాయిస్తోందని వెల్లడించారు. ఈ పథకం ద్వారా పేదలకు 10 లక్షల వరకు వైద్య బీమా కవరేజ్ లభిస్తుందని, ప్రభుత్వంలో పూర్తి బాధ్యతాయుతమైన విధివిధానాలు ఉన్నాయని చెప్పారు. వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి వీలుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో కొత్తగా 10 వేల బెడ్‌లను పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రంలో రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంట్ మీటర్లు పెట్టబోమని, ఉచిత కరెంట్ అందించి తీరుతామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపై ప్రతిపక్షాలు నోరు మెదపకపోవడమే భవిష్యత్తులో తమ విజయానికి నిదర్శనమని భట్టి విక్రమార్క అన్నారు. అలాగే, సమాజంలో ఓట్ల గల్లంతు వ్యవహారంపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఓటర్ల మ్యాపింగ్ , అన్-మ్యాపింగ్ పక్రియలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న 'ఇందిరమ్మ జీవిత బీమా పథకం' రాష్ట్రంలోని లబ్దిదారులందరికీ ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని భరోసా ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ నాయకులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు. దేశంలో మొదటి నుండి గోదాములలో స్టాక్ ఉంచడం నేరమైనప్పటికీ, బీజేపీ ప్రభుత్వం మాత్రం అదానీ, అంబానీ లాంటి పెద్ద కార్పొరేట్ సంస్థలకు గోదాములు పెట్టుకునేలా లబ్ధి చేకూర్చిందని ఆరోపించారు. తెలంగాణ బీజేపీ నేతలు ఇక్కడ రాజకీయాలు మాట్లాడటం మానేసి.. కేంద్రం ద్వారా ముందుగా ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చూడాలని, ఆ తర్వాతే ఇతర విషయాల గురించి మాట్లాడాలని డిప్యూటీ సీఎం గట్టిగా హితవు పలికారు.

## బెంగాల్లో మమత భారీ ధర్నా

కోల్‌కతా,జూన్2(సాక్ష్యం): 'పోరాటమో.. మరణమో' తేల్చుకుంటామంటూ టీఎంసీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హెచ్చరించారు. మంగళవారంనాడు కోల్‌కతాలో భారీ ధర్నాకు దిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి రోడ్లపైకి వచ్చారు. పార్టీ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, కల్యాణ్ బెనర్జీపై దాడులకు నిరసనగా ఈ ధర్నా చేపట్టారు. అయితే ఇంత పెద్ద కార్యక్రమానికి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎంపీలు మాత్రమే హాజరుకావడం తాజాగా చర్చనీయాంశమవుతోంది.అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయినప్పటికీ 80 మంది ఎమ్మెల్యేలను గెలుచుకుంది. అయితే పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డారనే కారణంగా ఇద్దరు ఎమ్మెల్యేలను మమతా బెనర్జీ ఇటీవల సస్పెండ్ చేశారు. దీంతో ఎమ్మెల్యేల సంఖ్య 78కి చేరింది. వీరిలో ఆరుగురు ఎమ్మెల్యేలు... నయన దాస్ బెనర్జీ, మదన్ మిత్రా, ఫిర్హాద్ హాకీమ్, బిమన్ బెనర్జీ, అశోక్ దేబ్, సోవన్‌దేబ్ చటోపాధ్యాయ్ మాత్రమే మమతా బెనర్జీ నిరసన దీక్షలో పాల్గొన్నారు. టీఎంసీకి పార్లమెంటు ఉభయసభల్లో 41 మంది ఎంపీలు ఉన్నారు. అయితే ఐదుగురు ఎంపీలు..డెరిక్ ఒబ్రెయిన్, సమీరుల్ ఇస్లామ్, దోలా సేన్, మాలా రాయ్, కల్యాణ్ బెనర్జీ మాత్రమే నిరసన వేదిక వద్ద కనిపించారు.

## గుట్టలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



యాదగిరిగుట్ట, సాక్ష్యం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మండలం, పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ర వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి పాల్గొని పార్టీ జెండా, జాతీయ జెండా ఎగురవేశారు. తెలంగాణ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం చేశారు. తెలంగాణతల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ అకుంఠిత దీక్షతో రాష్ట్రానికి స్వాతంత్ర్యం సిద్ధించిదని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి ఢిల్లీ మెడలు వంచిన ఉద్యమనేత కేసీఆర్ అని కొనియాడారు. తొలి సీఎం గా రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సంస్కరణలు చరిత్రలో నిలిచిపోయాయని స్పష్టం చేశారు. 30 నెలల రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకపడిందన్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత మిట్ట వెంకటయ్య, పట్టణ నాయకులు అరె శ్రీధర్, అంకం నరసింహ, దండబోయిన వీరేశం, కొన్యాల నరసింహ రెడ్డి, దావూద్, మాటూరి బాలయ్య, ముఖ్యర్ల శ్రీశైలం, బండి వాసు, ర్యాకల రాజు, ఉప్పలయ్య, చిరంజీవి, సైదులు, మోతే నరసింహ, బాలు, గౌడ శ్రీశైలం మల్లాపురం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.జి. రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ


### – తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా ఘనంగా జరుపుకున్న సంస్థ

బాచుపల్లి, హైదరాబాద్, జూన్ 2, 2026: విద్యా రంగంలో రెండు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న ఆర్.జి. రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తన 20వ ఆవిర్భావ దినోత్సవాన్ని బాచుపల్లిలోని సూర్యా గ్లోబల్ స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించింది. గత 20 సంవత్సరాలుగా గ్రామీణ మరియు వెనుక బడిన వర్గాలకు చెందిన వెయ్యికి పైగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాల్లో సానుకూల మార్పును తీసుకురావడంలో ట్రస్ట్ కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ ఎస్. నరసింహారావు (విరమణ పొందిన ఐఏఎస్ అధికారి), ప్రొఫెసర్ రామయ్య , శ్రీ గంద్ర మోహనరావు (హైకోర్టు న్యాయవాది) తదితర ప్రముఖులు హాజరయ్యారు. విద్యా మరియు సామాజిక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలను వారు అభినందించారు. ఈ వేడుకలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూడా నిర్వహించబడటంతో కార్యక్రమానికి మరింత ప్రత్యేకత చేకూరింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రగతి మరియు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ద్వంద్వ వేడుకలు అభివృద్ధి, సాధికారత మరియు సామాజిక పురోగతి అనే విలువలను ప్రతిబింబించాయి. విద్యార్థులు ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించగా, పాఠశాల పూర్వ విద్యార్థులు (అలుమ్నీ) కూడా హాజరై తమ అనుభవాలను పంచుకుని, తమ విజయాలకు పునాది వేసిన విద్యాసంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రముఖులు ట్రస్ట్ యొక్క 20 సంవత్సరాల ప్రస్థానాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా విద్యా మరియు సామాజిక అభివృద్ధికి సంస్థ మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ భావితరాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తామనే సంకల్పంతో కార్యక్రమం ముగిసింది.




# జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు

న్యూఢిల్లీ,జూన్2(సాక్ష్యం): దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు స్వల్ప ఆలస్యంతో కేరళలోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నాయి. భారత వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం జూన్ 4న కేరళ తీరాన్ని రుతుపవనాలు తాకే అవకాశం ఉంది. దీంతో దేశంలో అధికారికంగా వర్షాకాలం ప్రారంభం కానుంది. రుతుపవనాల రాకతో దక్షిణ భారత రాష్ట్రాల్లో వచ్చే ఆరు నుంచి ఏడు రోజుల పాటు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా కేరళలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 7 సెంటీమీటర్ల నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అరేబియా సముద్రం మీదుగా తేమతో కూడిన గాలులు బలపడుతుండటంతో రుతుపవనాల కదలిక వేగవంతమవుతోంది. దీని ప్రభావంతో కేరళతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని హెచ్చరించింది. అయితే రుతుపవనాల ప్రారంభంతో పాటు పలు ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు కూడా ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దేశంలోని వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాలతో పాటు దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలుల వేగం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని అంచనా వేసింది. దీంతో విద్యుత్ స్తంభాలు, తాత్కాలిక నిర్మాణాలు, వ్యవసాయ పంటలకు నష్టం కలిగే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారుల సూచనలు పాటించాలని సూచించింది. ఉత్తరాదిలోని ఢిల్లీ-ఎన్‌సీఆర్, రాజస్థాన్, పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లో ఇటీవల నమోదైన తీవ్ర ఎండల నుంచి ఉపశమనం కొనసాగనుంది. ఆ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. గత కొన్ని రోజులుగా అక్కడ గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినట్లు తెలిపింది. అదేవిధంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి మధ్య భారత రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తూర్పు భారతదేశంలోని బిహార్, ఝార్ఖండ్, బంగాల్‌లో రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, తొలుత మే 26నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకవచ్చునని ఐఎండీ అంచనా వేసింది. అయితే, ఆ అంచనాలను మే 29న సవరించి, తదుపరి వారంలో రావచ్చునని పేర్కొంది. మరోవైపు, వాతావరణంలో ఏర్పడిన ఎల్ నినో పరిస్థితుల వల్ల ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షాలే కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. పసిఫిక్ మహా సముద్ర ప్రాంతంలో ఎల్ నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయని, జూన్‌లో అవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్‌లో బలపడే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు, తీవ్రమైన ఎండల ప్రభావంతో దేశం వేడెక్కిపోతోంది. మధ్యాహ్నా సమయంలో ఎండ తీవ్రతకు బయటకు రావడానికి జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ఎండలతో అల్లాడిపోతున్న ప్రజానీకానికి మరికొన్ని రోజులపాటు నిరీక్షణ తప్పేలా లేదని వాతావరణ శాఖ చెబుతోంది. మరోవైపు, రెండుమూడు రోజుల తర్వాతైనా రుతుపవనాలు కేరళకు వస్తాయా అని కొందరు నిపుణులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఇక, రుతుపవనాల రాకతో వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కేరళలోని పలు ప్రాంతాల్లో ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ చేశారు. మొత్తం 9 జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.



# అకాల వర్షాలతో రైతులు కన్నీరు

### తడిసి ముద్దవుతున్న వరి ధాన్యం
### ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు

హైదరాబాద్, జూన్ 2(సాక్ష్యం): ఆరుగాలం కష్టపడి పండించిన పసిడిపంట చేతికొచ్చే సమయానికి అన్నదాతను ప్రకృతి పగబట్టి ఆడుకుంటోంది. ఉదయం పూట భగభగ మండుతున్న ఎండలు కమ్మేస్తుంటే.. రాత్రి కాగానే విరుచుకుపడుతున్న కారుమబ్బులు, భయపెడుతున్న ఈదురుగాలులు, అకాల వర్షాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాతావరణం పూర్తిగా అతలాకుతలమైంది. పగలు దంచికొడుతున్న ఎండల తీరు ఒకలా ఉంటే రాత్రివేళ ముంచుకొస్తున్న అకాల వర్షాలు రైతన్నల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రకృతి కన్నెర్ర చేయడంతో స్వేదం చిందించి పండించిన ధాన్యం రాశులు కళ్ల ముందే తడిసిపోతుంటే ఆ దృశ్యాలు చూసి కర్షకులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ విభిన్న వాతావరణ పరిస్థితులు జిల్లావ్యాప్తంగా రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

కల్లాల్లో, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ధాన్యం విక్రయించడానికి వచ్చిన కర్షకులు చెప్పనలవికాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో పగలు రాత్రి కష్టపడి సాధించిన దిగుబడులను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. రోజుల తరబడి మార్కెట్ యార్డుల్లోనే పడిగాపులు కాస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. కల్లాల వద్ద, రోడ్ల పక్కన కుప్పలు పోసిన ధాన్యం వర్షానికి తడవకుండా ప్లాస్టిక్ కవర్లు కప్పుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతున్నారు. రోడ్లపైనే వరి కుప్పలు భారీగా పేరుకుపోవడంతో అటు వాహనదారులకు సైతం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. గత రెండు మూడు రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు జిల్లాలోని సాత్నాల, బేలా, జైనథ్, భోరజ్ మండలాల్లో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మార్కెట్ కేంద్రాల వద్ద ఆరుబయట నిల్వ ఉంచిన ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు వాగుల్లా ప్రవహించడంతో వడ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. ముఖ్యంగా తాంసి మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ ఆరబోసిన జొన్న పంటతో, నిస్సహాయ స్థితిలో ఉన్న రైతులతో కిటకిటలాడుతోంది. కంటికి రెప్పలా కాపాడుకున్న జొన్న కుప్పలు అడపాదడపా కురుస్తున్న వానలకు తడిసిపోతుండటంతో వాటిని పదేపదే ఎండబెట్టుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తూ అలిసిపోతున్నారు. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగడానికి ప్రధానంగా గన్నీ బ్యాగులు, లారీలు, హమాలీల కొరత కారణమని స్పష్టమవుతోంది. నిండిన బస్తాలను తరలించేందుకు లారీలు సకాలంలో రాకపోవడం, తూకాలు వేసేందుకు తగినంత మంది కూలీలు దొరకకపోవడంతో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం పదిహేను ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు.. ఇప్పటి వరకు సుమారు రెండు లక్షల క్వింటాళ్ల వరిని మాత్రమే కొనుగోలు చేయగలిగారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాకపోవడంతో వారం రోజులు గడిచినా రైతుల నిరీక్షణ యథాతథంగా కొనసాగుతూనే ఉంది. బస్తాల కొరత అన్నదాతల పాలిట పెను శాపంగా మారింది. క్షణం క్షణం మారుతున్న వాతావరణ పరిస్థితులు, అధికారుల నిర్లక్ష్యం వెరసి రైతుల సహనాన్ని తీవ్రంగా పరీక్షిస్తున్నాయి. పగలు ఎండకు ఎండుతూ, రాత్రి వానకు తడుస్తూ దిక్కుతోచని స్థితిలో ఉన్న కర్షకులు చివరికి తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని డిమాండ్ చేస్తూ పలుచోట్ల రోడ్డెక్కి ధర్నాలు, ఆందోళనలు చేపట్టారు. వాన ఎప్పుడు ముంచుకొస్తుందో, గాలి దుమారం ఎప్పుడు కమ్ముకొస్తుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించాలని వారు వేడుకుంటున్నారు. లారీలు, గోనెసంచులు తగినన్ని అందుబాటులో ఉంచి, నిబంధనలు సడలించి తడిసిన పంటను సైతం వెంటనే కొనుగోలు చేసి తమను తక్షణమే ఆదుకోవాలని రైతన్నలు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## సర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన

### పంటల వైవిధ్యంపై గ్రామసభల్లో రైతులకు సూచన
### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్



హైదరాబాద్,జూన్2(సాక్ష్యం): ఓటరు జాబితా పక్రియలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. 'సర్' పక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 4, 6, 9, 10 తేదీల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన వివరించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై కలెక్టర్లలో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో పంటల వైవిధ్యతపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణంపైనా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామసభల్లో పంటల వైవిధ్యీకరణపై రైతులకు సూచనలు చేయాలన్నారు. వర్షాకాల సన్నద్ధతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నీటి నిల్వల నివారణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు. మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలని చెప్పారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎస్‌హెచ్‌జీ సభ్యుల భాగస్వామ్యంతో గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్లకు సీఎస్ రామకృష్ణారావు సూచనలు చేశారు.



# టీమిండియాతో అఫ్ఘనిస్థాన్ టీ 20 సిరీస్

## భారత్ వేదికగా సాగనున్న మ్యాచ్ లు

క్రికెట్ చరిత్రలోనే తొలిసారిగా ఒక క్రికెట్ జట్టు తమ సొంతగడ్డ మీదే అతిథి జట్టుగా మారనుంది. టీమిండియాతో అఫ్ఘనిస్థాన్ ఆడనున్న టీ 20 సిరీస్‌కు భారత్ వేదిక కానుండటం విశేషం. ఈ మేరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోయినా.. సెప్టెంబర్‌లో భారత్‌ను హోం గ్రౌండ్‌గా చేసుకుని అఫ్ఘనిస్థాన్ జట్టు టీమిండియాతో టీ 20 సిరీస్ ఆడనున్నట్లు సమాచారం. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం వేదికగా ఈ సిరీస్ జరగనుందని తెలుస్తోంది. భారత్ - అఫ్ఘనిస్థాన్ క్రికెట్ చరిత్రలో తొలిసారిగా అఫ్ఘనిస్థాన్ జట్టు భారత్‌ను హోస్ట్ చేయబోతోంది.

సాధారణంగా హోస్ట్ చేసే జట్టు తమ సొంత దేశం వేదికగానే మ్యాచ్‌లు ఆడుతుంది. కానీ ఈ సిరీస్ అఫ్ఘనిస్థాన్‌లో కాకుండా భారత రాజధాని ఢిల్లీలో జరగనుంది. సెప్టెంబర్‌లో ఈ సిరీస్ జరగనున్నట్లు సమాచారం. అఫ్ఘనిస్థాన్ నేషనల్ క్రికెట్ టీమ్ మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియాను భారత్‌లోనే ఆతిథ్యం ఇవ్వనుందనమాట. ఈ మ్యాచ్‌లు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో సెప్టెంబర్ 13, 16, 19 తేదీల్లో జరగనున్నాయి. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన మాత్రం పూర్తిగా వెలువడలేదు. ప్రస్తుతం అఫ్ఘనిస్థాన్ జట్టు జూన్ 6 నుంచి ప్రారంభమయ్యే ఒక టెస్టు, మూడు వన్డేల సిరీస్ కోసం భారత్‌కు రానుంది. ఇదే సమయంలో భవిష్యత్‌లో రిటర్న్ టూర్ నిర్వహించాలని అఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు.. బీసీసీఐను సంప్రదించినట్లు తెలుస్తోంది. బీసీసీఐ వర్గాల సమాచారం ప్రకారం.. బీసీసీఐ - అఫ్ఘనిస్థాన్ బోర్డు మధ్య సత్సంబంధాలు ఉన్నాయి. గతంలో కూడా ఐర్లాండ్, శ్రీలంక, జింబాబ్వే దేశాల క్రికెట్ బోర్డులకు ఆర్థికంగా సహకారం అందించేందుకు టీమిండియా అక్కడ పర్యటించాయి. ఇదే తరహాలో అఫ్ఘనిస్థాన్‌ను కూడా ప్రోత్సహించేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అఫ్ఘనిస్థాన్‌లో పరిస్థితుల కారణంగా ఆ దేశ జట్టు గత దశాబ్ద కాలంగా భారత్, యూఏఈ వేదికలపై తమ హోమ్ మ్యాచ్‌లు ఆడుతోంది. 2017లో గ్రేటర్ నోయిడాలో ఐర్లాండ్‌తో, 2018లో డెహ్రాడూన్‌లో బంగ్లాదేశ్‌తో అఫ్ఘనిస్థాన్ సిరీస్‌లు ఆడింది. ఆ తర్వాత యూఏఈని తమ ప్రధాన హోమ్ వేదికగా ఉపయోగించుకుని అక్కడి నుంచే ఎక్కువ సిరీస్‌లు ఆడింది. 2024లో న్యూజిలాండ్‌తో గ్రేటర్ నోయిడాలో నిర్వహించిన టెస్టు మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. వర్షం తగ్గినప్పటికీ మైదానం సరిగా లేకపోవడంతో ఒక్క బంతి కూడా పడకుండానే ఆ టెస్టు రద్దయింది. దాంతో అఫ్ఘనిస్థాన్ తమ హోమ్ సిరీస్‌లను షార్జాలో నిర్వహించింది. ఆ తర్వాత మళ్లీ తిరిగి ఈ ఏడాది సెప్టెంబర్‌లో అఫ్ఘన్ తమ హోమ్ సిరీస్ భారత్ వేదికగా టీమిండియాతోనే ఆడనుండటం విశేషం.

## 3.4 కోట్లిచ్చి ఖాళీగా కూర్చోబెట్టిన లక్నో!

లక్నో సూపర్ జెయింట్స్ స్టార్ బౌలర్ మయాంక్ యాదవ్ ఐపీఎల్ 2026లో పూర్తిగా విఫలమయ్యాడు. గాయం నుంచి కోలుకుని వచ్చిన మయాంక్ 4 మ్యాచ్‌లు ఆడి వికెట్లేమీ తీసుకోలేకపోయాడు. లక్నో తరఫున 2022 నుంచి ఐదు సీజన్లు ఆడిన మయాంక్ యాదవ్ ఓవరాల్‌గా పది మ్యాచ్‌లే ఆడాడు. ఈ పది మ్యాచ్‌లలో 9 వికెట్లు పడగొట్టాడు. అయితే మయాంక్‌ను బెంచ్‌కే పరిమితం చేసిన లక్నో.. రూ. 33.4 కోట్లను అతనికి చెల్లించింది. ఐపీఎల్‌లో ఎక్కువ హైప్ తెచ్చుకుని డగౌట్‌కే పరిమితమైన ప్లేయర్ ఎవరంటే మొదటగా గుర్తొచ్చేది మయాంక్ యాదవ్ . దేశవాళీ క్రికెట్‌లో రాణించి ఐపీఎల్‌లో అడుగుపెట్టిన మయాంక్ యాదవ్ నెట్స్‌లో మెరుపు బంతులతో కోచ్‌లను కట్టిపడేశాడు. కానీ.. సీజన్‌లో అడుగుపెట్టిన వెంటనే గాయాలతో రూలుడ్ అవుట్ అవడమో, లేక రెస్ట్ తీసుకుని డగౌట్స్‌కి పరిమితమవ్వడమో చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్ ఐదేళ్లలో మయాంక్ యాదవ్ కోసం రూ. 33.4 కోట్లు ఖర్చు పెడితే అతను పట్టుమని పది మ్యాచ్‌లు కూడా ఆడలేదు. 150 కిలోమీటర్ల వేగంతో బంతులు విసరగల మయాంక్ యాదవ్.. టీమిండియాలో అడుగుపెట్టిన తొలి మ్యాచ్‌లోనే మెయిడిన్ ఓవర్‌తో సంచలనం సృష్టించాడు. ఐపీఎల్ 2022లో రూ. 20 లక్షల బేస్ ప్రైజ్‌తో మయాంక్ యాదవ్‌ను లక్నో సూపర్ జెయింట్స్ సొంతం చేసుకుంది. మొదటి రెండేళ్లు అంటే 2022, 2023 సీజన్‌లలో మయాంక్ యాదవ్ కేవలం బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఐపీఎల్ 2024లో మయాంక్‌ను రూ. 11 కోట్ల ధరకు రిటైన్ చేసుకున్న లక్నో సూపర్ జెయింట్స్ ఆ సీజన్‌లో కేవలం నాలుగు మ్యాచ్‌లే ఆడించింది. నాలుగు మ్యాచ్‌లలో ఏడు వికెట్లు పడగొట్టి అప్పట్లో సంచలనంగా మారాడు. అయితే ఐపీఎల్ 2025లో రెండు మ్యాచ్‌లు ఆడిన మయాంక్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టి.. గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే దూరమయ్యాడు. ఇక ఐపీఎల్ 2026లో రిటర్న్ వచ్చిన మయాంక్ యాదవ్‌ను చాలా మ్యాచ్‌ల వరకూ డగౌట్‌లోనే కూర్చోబెట్టారు. సీజన్ మధ్యలో నాలుగు మ్యాచ్‌లు అవకాశం ఇచ్చినా ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు. 11.38 ఎకానమీతో బౌలింగ్ చేసి విఫలమయ్యాడు. ఈ లెక్కన చూసుకుంటే మయాంక్ యాదవ్ లక్నో తరఫున 2022 నుంచి 2026 వరకు ఐదు సీజన్‌లు ఆడాడు. అందులో మూడు సీజన్‌లలో కేవలం పది మ్యాచ్‌లే ఆడి 9 వికెట్లు పడగొట్టాడు. సీజన్ మొత్తం పక్కన కూర్చున్నా ఆ ప్లేయర్‌కు రావాల్సిన కాంట్రాక్ట్ డబ్బులు మాత్రం వచ్చేస్తాయి. దాంతో మయాంక్ యాదవ్‌కు ఐదు సీజన్ల మీద కలిపి రూ. 33.4 కోట్లు రాగా.. అతని ప్రదర్శన మాత్రం 9 వికెట్లకే పరిమితమైంది. సాధారణంగా ఫాస్ట్ బౌలర్లు ఎక్కువగా గాయపడుతుంటారు. అందుకే ఐపీఎల్ 2024లో నాలుగు మ్యాచ్‌లు ఆడి ఏడు వికెట్లు తీసుకున్న మయాంక్ యాదవ్.. గాయం కారణంగా 2025లో రెండు మ్యాచ్‌లకే పరిమితమయ్యాడు. 2026 సమయానికి కోలుకున్నా పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో డగౌట్‌కే పరిమితం చేయాల్సిన పరిస్థితి వచ్చింది.





## ఆస్ట్రేలియాలో కోహ్లికి చాలా పెద్ద ఫ్యాన్ బేస్

### ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్‌లో వరుసగా రెండో టైటిల్ అందుకుంది. ఆర్సీబీ విజయంపై ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ హర్షం వ్యక్తం చేశారు. దాంతో పాటు విరాట్ కోహ్లిని ఆకాశానికి ఎత్తుతూ ప్రశంసల జల్లు కురిపించారు. ఆస్ట్రేలియాలో విరాట్ కోహ్లికి చాలా పెద్ద ఫ్యాన్ బేస్ ఉందని చెప్పారు. గతేడాది తాను భారత్‌కు వచ్చినప్పుడు ఆర్సీబీ తొలి కప్ అందుకుందని, ఇప్పుడు రెండో టైటిల్ సొంతం చేసుకుందని ఆయన గుర్తు చేశారు. విరాట్ కోహ్లికి ఆస్ట్రేలియాలో ఎంత పెద్ద ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో చెప్పాల్సిన అవసరం లేదు. అక్టోబర్‌లో జరిగిన కోహ్లి ఆఖరి ఆస్ట్రేలియా టూర్‌లో ఫ్యాన్స్ ఎలా బ్రహ్మరథం పట్టారో చూశాము. కోహ్లి డకౌట్లు అయినా ఫ్యాన్స్ మాత్రం మంచి సెండాఫ్ ఇచ్చారు. ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు కూడా విరాట్ కోహ్లి - రోహిత్ శర్మలకు ఘన వీడ్కోలు పలికింది. తాజాగా ఐపీఎల్‌లో ఆర్సీబీ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలవడంపై ఆస్ట్రేలియా ఉప ప్రధాని కోహ్లిపై ప్రశంసల వర్షం కురిపించారు. భారత పర్యటనలో ఉన్న ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ ఆర్సీబీ టైటిల్ సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా విరాట్ కోహ్లిపై ప్రశంసల జల్లు కురిపించారు. ఆర్సీబీ విజయాన్ని, కోహ్లి ప్రభావాన్ని చూపిస్తూ భారత్ - ఆస్ట్రేలియా ద్వైపాక్షిక సంబంధాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియాలో కోహ్లి పేరు ఎక్కువగా వినిపిస్తుందని, ప్రపంచ వ్యాప్తంగా అతని అభిమానులు ఉన్నారని గుర్తు చేశారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన మార్లెస్ ఆర్సీబీ విజయాన్ని రెండు దేశాల మధ్య పెరుగుతున్న రిలేషన్‌కు గుర్తుగా అభివర్ణించారు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్స్‌లో కోహ్లి 75 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆస్ట్రేలియా ఆటగాళ్లు జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ కూడా తమ వంత పాత్ర పోషించారని గుర్తు చేశారు. "గతేడాది కూడా ఐపీఎల్ ఫైనల్ తర్వాతి రోజు నేను భారత్‌లోనే ఉన్నాను. ఈ సారి కూడా ఆర్సీబీ విజయం సాధించింది. విరాట్ కోహ్లి 75 పరుగులతో నాటౌట్‌గా నిలిచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. కోహ్లితో పాటు జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ కూడా కీలక పాత్ర పోషించాడు. భారత్ - ఆస్ట్రేలియా కలిసి ఎలా ముందుకు సాగుతున్నాయో చూపేందుకు ఇది ఓ ఉదాహరణ" అని మార్లెస్ అన్నారు. "ప్రస్తుతం క్రికెట్‌లో విరాట్ కోహ్లి అంటే ఓ సంచలనం. నేను చిన్నప్పటి నుంచి క్రికెట్‌ను ఫాలో అవుతున్నాను. అప్పట్లో నాకు గుర్తున్న కెప్టెన్ బిషాన్ సింగ్ బేడి. ఇప్పుడు కోహ్లి ఆ స్థాయిని దాటేశాడు. కపిల్ దేవ్ పక్కన నిల్చోవడం కూడా ఒక ఫ్యాన్ బాయ్ మూమెంట్" అని ఆస్ట్రేలియా ఉప ప్రధాని అన్నారు. మొత్తానికి ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ భారత్ పర్యటన ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగయ్యేలా చేసిందని చెప్పొచ్చు.

## వైభవ్ వెనుక కార్పొరేట్ కంపెనీల పరుగులు

క్రికెట్ ప్రపంచంలో ప్రస్తుతం ఒకే ఒక్కడి పేరు మారుమోగిపోతోంది. అతడే 15 ఏళ్ల టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ. ఇటీవలే ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్‌లో ఈ బుడ్డోడు సృష్టించిన సునామీ అంతా ఇంతా కాదు. రాజస్థాన్ రాయల్స్ జట్టు తరఫున ఆడిన వైభవ్.. తన బ్యాటింగ్ విశ్వరూపంతో క్రికెట్ దిగ్గజాలనే ఆశ్చర్యపరిచాడు. ఐపీఎల్ ముగింపు వేడుకల్లో మేజర్ అవార్డులన్నింటినీ ఇతడే క్లీన్ స్వీప్ చేశాడు. దాంతో రాత్రికి రాత్రే ఈ బిహార్ కుర్రాడి బ్రాండ్ వాల్యూ ఆకాశాన్ని తాకింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను సైతం పక్కకు నెట్టి కార్పొరేట్ కంపెనీలు ఈయన వెనుక పరుగులు పెడుతున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్‌లో రన్నరప్ రేసులో రాజస్థాన్ క్వాలిఫైయర్-2 లో ఓడిపోయినప్పటికీ, వైభవ్



సూర్యవంశీ మాత్రం చరిత్ర సృష్టించాడు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సాధించడంతో పాటు మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్, ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్, సూపర్ స్ట్రైకర్, సూపర్ సిక్సెస్ అవార్డులను కైవసం చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చిన్న వయసులో ఈ అవార్డులు గెలవడమే కాకుండా.. ఒకే సీజన్‌లో ఎంవీపీ, ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డులు రెండూ సాధించిన ఏకైక ఆటగాడిగా రికార్డులకెక్కాడు. ఐపీఎల్ వ్యవస్థాపకుడు లలిత్ మోదీ సైతం స్పందిస్తూ.. భవిష్యత్తులో బాలీవుడ్, హాలీవుడ్ స్టార్ల కంటే పెద్ద సెలబ్రిటీ వైభవ్ అవుతాడని జోస్యం చెప్పారు. ఐపీఎల్‌లో వైభవ్ చూపించిన ప్రతాపానికి బ్యాట్ స్పాన్సర్‌షిప్ మార్కెట్ అప్సెట్ అయిపోయింది. కోహ్లీ బ్యాట్ స్పాన్సర్ ఎమ్ఆర్ఎఫ్, రోహిత్ శర్మ బ్యాట్ స్పాన్సర్ సియట్ లాంటి దిగ్గజ క్రీడా సంస్థలు వైభవ్ బ్యాట్ రైట్స్ కోసం పోటీ పడుతున్నాయి. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం ఒక ప్రముఖ కంపెనీ అయితే ఈ 15 ఏళ్ల కుర్రాడికి ఏకంగా బ్లాంక్ చెక్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రేజ్ చూసి వైభవ్ తన కమర్షియల్ యాడ్స్ రేట్లను ఏకంగా రెట్టింపు చేసేశాడు. వైభవ్ సూర్యవంశీ కమర్షియల్ జర్నీ ప్రముఖ న్యూట్రిషన్ బ్రాండ్ కాంప్లాన్ ఇండియాతో ప్రారంభమైంది. 2026 ప్రారంభంలోనే కాంప్లాన్ సంస్థ అతనితో థోడా ప్లాన్, థోడా కాంప్లాన్ అనే క్యాంపెయిన్ కోసం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ డీల్ విలువ దాదాపు రూ.75 నుంచి 80 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఈ యాడ్‌లో వైభవ్ క్రమశిక్షణతో కూడిన శిక్షణ, క్రీడాకారులకు పోషకాహారం ఎంత ముఖ్యమనే విషయాలను హైలైట్ చేశారు.వైభవ్ సూర్యవంశీ కమర్షియల్ జర్నీ ప్రముఖ న్యూట్రిషన్ బ్రాండ్ కాంప్లాన్ ఇండియాతో ప్రారంభమైంది. 2026 ప్రారంభంలోనే కాంప్లాన్ సంస్థ అతనితో థోడా ప్లాన్, థోడా కాంప్లాన్ అనే క్యాంపెయిన్ కోసం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ డీల్ విలువ దాదాపు రూ.75 నుంచి 80 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఈ యాడ్‌లో వైభవ్ క్రమశిక్షణతో కూడిన శిక్షణ, క్రీడాకారులకు పోషకాహారం ఎంత ముఖ్యమనే విషయాలను హైలైట్ చేశారు.మే 30వ తేదీన జార్ఖండ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఇర్ఫాన్ అన్సారీ ఒక కీలక ప్రకటన చేశారు. వైభవ్‌ను యూత్ ఎనర్జీకి నిలువెత్తు రూపంగా అభివర్ణిస్తూ, త్వరలోనే జార్ఖండ్ ఆరోగ్య శాఖ తరఫున ప్రచారకర్తగా నియమించనున్నట్లు పేర్కొన్నారు. ఇక క్రికెట్ కిట్ విషయానికి వస్తే.. ప్రముఖ స్పోర్ట్స్ తయారీ సంస్థ సరీన్ స్పోర్ట్స్ తో వైభవ్‌కు ఎప్పటి నుంచో ఒప్పందం ఉంది. ఈ ఎస్ఎస్ బ్యాట్ స్పాన్సర్‌షిప్ ద్వారా వైభవ్‌కు ఏడాదికి దాదాపు రూ.50 లక్షల ఆదాయం లభిస్తోంది.

## భారీ మూల్యం చెల్లించుకున్న టిమ్ డేవిడ్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆటగాడికి షాక్ తగిలింది. భారీ హిట్టింగ్ చేసే ఆస్ట్రేలియా బ్యాటర్ టిమ్ డేవిడ్ ఐపీఎల్ ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చేసిన చిన్న పొరపాటుతో భారీ మూల్యం చెల్లించుకున్నాడు. క్రమశిక్షణా ఉల్లంఘనకు పాల్పడినందుకు ఒక మ్యాచ్ సస్పెన్షన్, మ్యాచ్ ఫీజులో 50% జరిమానా విధించారు. ఈ నిషేధం కారణంగా, టిమ్ డేవిడ్ ఐపీఎల్ 2027 తొలి మ్యాచ్‌లో ఆడేందుకు అవకాశాన్ని కోల్పోయాడు. ఇది ఐపీఎల్ 2026 సీజన్‌లో అతనికి విధించిన మూడో పనిష్మెంట్ కావడం విశేషం. ఫైనల్ మొదటి ఇన్నింగ్స్‌లో 10వ ఓవర్లో గుజరాత్ టైటాన్స్ వికెట్ పడిన వెంటనే ఇది జరిగింది. అవుటైన తర్వాత, టిమ్ డేవిడ్ ఆన్-ఫీల్డ్ అంపైర్ నితిన్ మీనన్‌పైకి ఐస్ బ్యాగ్‌ను విసిరాడు. మ్యాచ్ రిఫరీ జవగల్ శ్రీనాథ్, కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.9ని ఉల్లంఘించినందుకు టిమ్ డేవిడ్‌కు అధికారికంగా జరిమానా విధించారు. ఇది ఆటగాళ్ళు మ్యాచ్ అధికారులపై లేదా తోటి ఆటగాళ్లపై పరికరాలు, బంతులు లేదా వాటర్ బాటిళ్లను అనుచితంగా లేదా ప్రమాదకరంగా విసిరేయడాన్ని నిషేధిస్తుంది. టిమ్ డేవిడ్ వెంటనే తన తప్పిదాన్ని అంగీకరించాడు. ఇది విరాట్ కోహ్లీతో పాటు ఛేజ్‌లో కీలకమైన మ్యాచ్-విన్నింగ్ పూర్తి చేయడానికి వీలు కల్పించింది. అయితే, వచ్చే సీజన్లో తొలి మ్యాచ్ సస్పెన్షన్ కొనసాగుతుంది. బెంగళూరు ద్వారా అతను రిటైన్ అయినా, మరొక ఫ్రాంచైజీ తీసుకున్నప్పటికీ 2027 సీజన్ ప్రారంభ మ్యాచ్‌లో పాల్గొనకుండా టిమ్ డేవిడ్‌ను నిర్వాహకులు నిషేధించారు. ఐపీఎల్‌లో వరుసగా రెండో ఏడాది ఛాంపియన్‌గా నిలిచిన ఆర్సీబీ మే 31న అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్‌లో ఘనవిజయం సాధించి ముంబై, చెన్నై సరసన చేరింది. ఈ విజయం ఆర్సీబీ సరికొత్త యజమానులకు ఆరంభంలోనే అద్భుతమైన బహుమతిగా నిలిచింది. గత మార్చి చివరి వారంలో లండన్ సంస్థ 'డియోజియో' నుండి ఆదిత్య బిర్లా గ్రూప్ నేతృత్వంలోని కన్సార్టియం ఈ జట్టును కొనుగోలు చేసింది. సుమారు 1.78 బిలియన్ డాలర్ల (రూ. 14,800 కోట్లు) భారీ డీల్‌తో జట్టు చేతులు మారింది. యాజమాన్యం మారిన కొద్ది రోజుల్లోనే జట్టు టైటిల్ గెలవడంతో బ్రాండ్ విలువ అమాంతం పెరిగింది. ఆర్సీబీకి ఇది కొత్త ఇన్వెస్టర్లకు వ్యాపార, బ్రాండింగ్ పరంగా భారీ లాభాలను తెచ్చిపెట్టబోతోంది.



## సంజీవ్ గోయెంకా అత్యంత చెత్త యజమాని

### ఐపీఎల్ సృష్టికర్త, మాజీ చైర్మన్ లలిత్ మోదీ

లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకాపై ఐపీఎల్ సృష్టికర్త, మాజీ చైర్మన్ లలిత్ మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ చరిత్రలోనే సంజీవ్ గోయెంకా అత్యంత చెత్త యజమాని అని, మాట తప్పిన మూర్ఖుడంటూ మండిపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో జట్టు వైఫల్యానికి బాధ్యుడిని చేస్తూ రిషభ్ పంత్‌ను తప్పించడాన్ని లలిత్ మోదీ తప్పుబట్టాడు.లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకాపై ఐపీఎల్ సృష్టికర్త, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ చరిత్రలోనే సంజీవ్ గోయెంకా అత్యంత చెత్త యజమాని అని, మాట తప్పిన మూర్ఖుడంటూ మండిపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో జట్టు వైఫల్యానికి బాధ్యుడిని చేస్తూ రిషభ్ పంత్‌ను తప్పించడాన్ని లలిత్ మోదీ తప్పుబట్టాడు. అతడు తన విద్యుత్ బిజినెస్‌కే పరిమితం కావాల్సింది. అనవసరంగా ఐపీఎల్‌లో ఫ్రాంచైజీని కొని చేతులు కాల్చుకున్నాడు. ఐపీఎల్ రేటింగ్ తగ్గుదలకు సంజీవ్ గోయెంకా కూడా ఓ కారణం. లక్నో జట్టు ప్రతీ సీజన్‌లో పేలవమైన ప్రదర్శననే కనబరుస్తూ వస్తోంది. ఈసారి కూడా ఆ జట్టు ప్లేఆఫ్స్ చేరకుండానే నిష్క్రమించడంతో సంజీవ్ గోయెంకా మీమర్స్‌కు దొరికిపోయాడు. ఇప్పుడాయన ఒక మీమ్ కింగ్ మారాడు. గోయెంకాపై వచ్చిన మీమ్స్‌లో అత్యధిక మంది చూసిన మీమ్‌కు నేను రోలెక్స్ వాచీని బహుమతిగా ఇస్తాను'అని లలిత్ మోదీ అన్నారు. ఇక అవకాశం దొరికినప్పుడల్లా సంజీవ్ గోయెంకాపై లలిత్ మోదీ విమర్శలు గుప్పిస్తున్నాడు. ఈ సీజన్ ఆరంభంలో లక్నో పరాజయం తర్వాత రిషభ్ పంత్‌ను సంజీవ్ గోయెంకా మందలించడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ సమయంలోనూ సంజీవ్ గోయెంకాపై లలిత్ మోదీ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'పంత్‌కు దీర్ఘకాలం అండగా ఉంటానన్న ఆ పెద్ద మనిషి తన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యాడు'అని మండిపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్ వైఫల్యం నేపథ్యంలో సారథ్య బాధ్యతల నుంచి రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ తప్పించింది. అతనే స్వయంగా కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడని ప్రకటించింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన లక్నో 4 మ్యాచ్‌లు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది.



# అండర్-18 ఆసియా కప్ లో భారత్ ఘన విజయం!

జపాన్‌లోని కాకామిగహారా వేదికగా జరుగుతున్న అండర్-18 ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో భారత పురుషుల జట్టు మరోసారి లీగ్ దశలో అద్భుత ప్రదర్శన చేసింది. సోమవారం జరిగిన పూల్-ఎ మ్యాచ్‌లో కెప్టెన్ కేతన్ కుష్వాహా మెరుపు దాడితో భారత్ 4-1 గోల్స్ తేడాతో బలమైన దక్షిణ కొరియా జట్టును సులువుగా ఓడించింది. ఈ విజయంతో లీగ్ దశలో ఆడిన 3 మ్యాచ్‌ల్లో భారత్‌కు ఇది రెండో విజయం కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో భారత కెప్టెన్ కేతన్ కుష్వాహా ముందుండి జట్టును నడిపించాడు. మ్యాచ్ 3వ, 36వ నిమిషాల్లో రెండు కీలక గోల్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కేతన్ కుష్వాహాతో పాటు వరిందర్ సింగ్(5వ నిమిషం), షారూఖ్ అలీ(54వ నిమిషం) చెరో గోల్ చేసి స్కోరు బోర్డును పరుగెత్తించారు. కొరియా జట్టు తరఫున కెప్టెన్ యూన్ జెహ్యాక్ 21వ నిమిషంలో ఏకైక గోల్ సాధించాడు. ప్రస్తుతం పూల్-ఎ లో భారత్, కొరియా, జపాన్ జట్లు ఆరేసి పాయింట్లతో సమానంగా ఉన్నప్పటికీ.. మెరుగైన గోల్ డిఫరెన్స్ కారణంగా భారత్ గ్రూప్ టాప్‌లో నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో రెండు పూల్స్ నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. కొరియాపై సాధించిన ఈ భారీ విజయం భారత్ సెమీస్ అవకాశాలను మరింత మెరుగుపరిచింది.మ్యాచ్ ప్రారంభం నుంచే భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. మొదటి క్వార్టర్ ఐదో నిమిషానికే భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆట 3వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను రాహుల్ యాదవ్ పాస్ సాయంతో కెప్టెన్ కేతన్ గోల్‌గా మలిచాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే 5వ నిమిషంలో గాజీ ఖాన్ అందించిన అద్భుతమైన పాస్‌ను వరిందర్ సింగ్ ఏమాత్రం తడబడకుండా గోల్ పోస్ట్‌లోకి పంపి ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. రెండో క్వార్టర్ లో కొరియా పుంజుకుని 21వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చి స్కోరును 2-1కి తగ్గించింది. అయితే మూడు, నాల్గవ క్వార్టర్లలో భారత్ మళ్లీ ఆటపై పట్టు సాధించింది. 36వ నిమిషంలో కేతన్ కుష్వాహా వ్యక్తిగత రెండో గోల్ కొట్టి భారత్‌కు 3-1 ఆధిక్యాన్ని అందించాడు. మ్యాచ్ ముగిసే సమయానికి (53వ నిమిషంలో) కొరియా గోల్ చేయడానికి తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ.. భారత గోల్‌కీపర్ ఆయుష్ రజక్ అద్భుతమైన డిఫెన్స్‌తో దానిని అడ్డుకున్నాడు. ఆ మరుసటి నిమిషంలోనే భారత్ ఎదురుదాడికి దిగి, షారూఖ్ అలీ క్లాస్ షాట్‌తో నాల్గవ గోల్ కొట్టి 4-1తో భారత్ విజయాన్ని ఖరారు చేశాడు. టీమిండియా తన తదుపరి పూల్-ఎ మ్యాచ్‌లో జూన్ 3న చైనీస్ తైపీతో తలపడనుంది.





## విడుదలకి సిద్ధమవుతున్న సునీల్ కుమార్ రెడ్డి “ఎల్ జి బీ టీ ఏ లీగల్ బ్యాటిల్ “

సామాజిక ఇతివృత్తాల నేపథ్యం లో చిత్రాలను రూపొందించే దర్శకుడు పి సునీల్ కుమార్ రెడ్డి శ్రావ్య ఫిల్మ్స్ బ్యానర్ పై సుభాష్ చక్రవర్తి రవడ సహ నిర్మాతగా ట్రాన్స్జెండర్ వ్యక్తుల జీవితాల మీద తీసిన కోర్ట్ రూమ్ డ్రామా “ ఎల్ జి బీ టీ - ఏ లీగల్ బ్యాటిల్ “ ఈ నెల 19th న దేశవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రైడ్ మంత్ సందర్భంగా జూన్ నెలలో ఈ చిత్రాన్ని విడుదల చెయ్యద లచామని, ఎల్ బి శ్రీరామ్ , ఎస్తర్ నార్హోన్హ , రాజు ఖేర్, ఆనంద చక్రపాణి , ప్రీతీ నిగమ్ లాంటి ప్రముఖ నటీన టులతో పాటు చాలా మంది రియల్ ట్రాన్స్జెండర్ యాక్టర్స్ ఇందులో ప్రధాన పాత్రలు పోషించారని హిమ రాథోడ్ హీరోయిన్ గా , చంద్రముఖి , లైలా వంటి ప్రముఖ యాక్టివిస్టులు , గే యాక్టివిస్ట్ విష్ణు తేజ చాలా పరిణితితో నటించారని, దర్శకుడు చిత్ర టీజర్ విడుదల సందర్భంగా తెలియచేసారు. తమ జీవితాలని హృద్యంగా మలిచారని , ఈ చిత్రం ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందన్న ఆశాభావం చిత్రం లో నటించిన నటీనటులు వ్యక్తపరిచారు.

## హీరో రాజ్ తరుణ్ చేతుల మీదుగా "పెళ్ళైంది కాని NO కహాని" సినిమా పోస్టర్ లాంఛ్

శ్రీహరి హీరోగా నటిస్తున్న సినిమా "పెళ్ళైంది కాని NO కహాని". ఈ చిత్రంలో స్మిత హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీని మై3 సినిమాస్ బ్యానర్ నిర్మిస్తోంది. ఏడుకొండలు తాడిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ ద్వారా రాబోతోంది. ఈ రోజు ఈ చిత్ర పోస్టర్ ను సాధించాలని కోరుకుంటున్నా. ఈ మూవీ టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ చెబుతున్నా. అన్నారు. ఐఎఫ్ఎక్స్ అధినేత పద్మనాభరెడ్డి మాట్లాడుతూ – "పెళ్ళైంది కాని NO కహాని" సినిమా పోస్టర్ లాంఛ్ ఈవెంట్ లో గెస్ట్ గా పాల్గొనడం సంతోషంగా ఉంది. ఈ చిత్ర హీరో శ్రీహరి గారితో పాటు టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా. అన్నారు. డైరెక్టర్ ఏడుకొండలు తాడిశెట్టి మాట్లాడుతూ –



హీరో రాజ్ తరుణ్ చేతుల మీదుగా లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరో శ్రీహరి మాట్లాడుతూ – ఈరోజు మా సినిమా పోస్టర్ లాంఛ్ చేసేందుకు అతిథిగా వచ్చిన హీరో రాజ్ తరుణ్ గారికి థ్యాంక్స్. అలాగే గెస్ట్ గా వచ్చిన ఐఎఫ్ఎక్స్ అధినేత పద్మనాభరెడ్డి గారికి కూడా కృతజ్ఞతలు చెబుతున్నాం. "పెళ్ళైంది కాని NO కహాని" సినిమా చాలా బాగా వచ్చింది. మరో నెలన్నర సమయంలో మీ ముందుకు రిలీజ్ కు తీసుకురాబో తున్నాం. సినిమా ఆద్యంతం హిలేరియస్ ఫన్ తో ఎంటర్ టైన్ చేస్తుంది. డైరెక్టర్ ఏడుకొండలు గారు చాలా బాగా రూపొందించారు. హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ – "పెళ్ళైంది కాని NO కహాని" మూవీ పోస్టర్ లాంఛ్ చేయడం హ్యాపీగా ఉంది. ఈ పోస్టర్ చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తోంది. ఈ మూవీ దర్శక నిర్మాతలు నాకు పరిచయం ఉన్నవారు. మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా ఈ సినిమాను దర్శకుడు ఏడుకొండలు తెరకెక్కించారు. ప్రస్తుతం టాలీవుడ్ లో ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ ట్రెండ్ నడుస్తోంది. ఈ సినిమా కూడా ఘన విజయం మా "పెళ్ళైంది కాని NO కహాని" మూవీ షూటింగ్ కంప్లీట్ అయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. రెండు మూడు రోజుల్లో సెన్సార్ కు సినిమా వెళ్తోంది. వచ్చే నెలలో చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. తెలుగు వారికి సంక్రాంతి పండుగ ఎంత సరదాగా ఉంటుందో, ఈ సినిమా కథాంశం కూడా అంతే ఎంటర్ టైనింగ్ సరదాగా ఉంటుంది. ఫ్యామిలీ ఆడియెన్స్ అంతా కలిసి మూవీ చూడొచ్చు. అన్నారు. నటుడు జగన్మోహన్ రావు మాట్లాడుతూ – కంటెంట్ ఉంటే చిన్న చిత్రాలనైనా మన ప్రేక్షకులు సక్సెస్ చేస్తారు. మేము కొత్త వాళ్లమైనా స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తో వస్తున్నాం. మా సినిమా నవ్వుల విందులా ఉంటుంది. మీకు మూవీ తప్పకుండా నచ్చుతుందనే గ్యారెంటీ ఇవ్వగలను. మూవీ మీకు నచ్చకపోతే టికెట్ రిటర్న్ ఇవ్వొచ్చు. అంత గ్యారెంటీ ఎంటర్ టైనర్ ఇది. మా డైరెక్టర్ సీన్స్ చెబుతున్నప్పుడే మా టీమ్ అంతా ఆ కామెడీని ఎంజాయ్ చేశాం. అన్నారు.

## పెద్ది'లో చరణ్ పెర్ఫార్మెన్స్, ట్రాన్స్‌ఫర్మేషన్ మైండ్‌బ్లోయింగ్‌గా ఉంటుంది

### 'పెద్ది' అద్భుతంగా వచ్చింది: దర్శకుడు బుచ్చిబాబు సానా

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా 'పెద్ది' దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. అద్భుతమైన గ్లింప్స్, చార్ట్ బస్టర్ పాటలు, పవర్ ఫుల్ థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పెద్ది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది. జూన్ 3న ప్రత్యేక ప్రీమియర్‌లు ప్రదర్శించనున్నారు. ఈ నేపథ్యంలో డైరెక్టర్ బుచ్చిబాబు సానా విలేకర్ల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**పెద్ది జర్నీ గురించి చెప్పండి?**

–నా తొలి చిత్రం ఉప్పెన బ్లాక్‌బస్టర్ తర్వాత దాదాపు ఐదేళ్లకు పెద్దితో వస్తున్నాను. సాధారణంగా ఇండస్ట్రీలో ఒక బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత దర్శకుడికి ఐదేళ్ల సమయం పట్టడం జరగదు. కానీ నా విషయంలో అలా జరిగింది (నవ్వుతూ). మా గురువుగారు సుకుమార్ గారు నన్ను చరణ్ గారి దగ్గరకు తీసుకెళ్లారు. నేను కథ చెప్పాను. చరణ్ గారికి నచ్చింది. ఉప్పెన తర్వాత చరణ్ గారి దగ్గరకు వెళ్లడానికే నాకు రెండున్నరేళ్లు పట్టింది. ఆయన కథ ఓకే చేసిన తర్వాత దాదాపు ఏడాదిన్నరలో షూటింగ్ మొత్తం పూర్తయ్యింది.

**ఇది స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండే సినిమా కదా. దీనికోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

–క్రికెట్ మన అందరికీ తెలిసిన ఆటే. కానీ కుస్తీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. దంగల్ చిత్రంలో అమీర్ ఖాన్ గారికి కోచింగ్ ఇచ్చిన ట్రైనర్‌ను తీసుకొచ్చాం. అలాగే తెలంగాణలోని పహల్వాన్లను కూడా టీమ్‌లో భాగం చేశాం. ఆర్టిస్టులందరికీ ప్రత్యేక శిక్షణ ఇచ్చాం. రామ్ చరణ్ గారు ఈ సినిమా కోసం దాదాపు మూడు నుంచి నాలుగు నెలల పాటు ప్రత్యేకంగా పహల్వాన్ శిక్షణ తీసుకున్నారు.

**మీరు ఎన్టీఆర్ గారితో అనుకున్న కథనే చరణ్ గారితో చేశారనే వార్తలు వచ్చాయి. దీనిపై స్పష్టత ఇవ్వండి?**

–లేదు. ఎన్టీఆర్ గారి కోసం అనుకున్న కథ వేరు. పెద్ది కథ వేరు. ఇది పూర్తిగా చరణ్ గారి కోసం తయారు చేసిన కథ.

**చరణ్ గారిని అంత ఈజీగా ఎలా కన్విన్స్ చేశారు?**

–అంత ఈజీగా ఏమీ జరగలేదు. ఆయనకు కథ నచ్చింది కాబట్టే ఒప్పుకున్నారు. కథతోనే ఆయనను కన్విన్స్ చేశాను.

–చరణ్ గారికి ఎప్పటినుంచో ఒక స్పోర్ట్స్ డ్రామా చేయాలనే ఆసక్తి ఉంది. ఆయనకు నచ్చేలా పెద్ది కథను సిద్ధం చేశాం.

**పెద్ది సక్సెస్ ఇప్పుడు ఇండస్ట్రీకి చాలా అవసరం కదా?**

–ఏ సినిమా సక్సెస్ అయినా ఇండస్ట్రీకి, డైరెక్టర్లకు, హీరోలకు, సినిమాకు పనిచేసిన అందరికీ అవసరమే. అయితే ఇప్పుడు ఆ అవసరం కాస్త గట్టిగా ఉంది. నా కెరీర్ మొత్తం అలానే జరిగింది (నవ్వుతూ). ఉప్పెన సమయంలో కూడా పరిస్థితి అలానే ఉండేది. అప్పట్లో అసలు థియేటర్లకు ప్రేక్షకులు వస్తారా లేదా అనే సందేహం ఉండేది. సినిమా రిలీజ్‌కు మూడు రోజుల ముందు మాత్రమే 100% ఆక్యుపెన్సీకి అనుమతి వచ్చింది. జనం థియేటర్స్ కి వచ్చారు. పెద్ద హిట్ ఇచ్చారు.

**శివరాజ్ కుమార్ గారు, జగపతిబాబు గారు, దివ్యేందు శర్మ పాత్రల గురించి?**

–వీళ్లందరూ ఆ పాత్రలకు పర్ఫెక్ట్‌గా సరిపోతారు. శివన్న గారు ఒక గురువుగా కనిపిస్తారు. ఆటను బ్రతికించేవాడి పాత్ర అది. అలాగే జగపతిబాబు గారి అప్పలసూరి పాత్ర చాలా బరువైనది. హీరో తర్వాత అంత పవర్‌ఫుల్‌గా ఉండే పాత్ర అది. దివ్యేందు పాత్ర కూడా చాలా క్రేజీగా ఉంటుంది.

**జాన్వి కపూర్ పాత్ర గురించి?**

–జాన్వి కపూర్ ఈ సినిమాకు ఒక ప్రత్యేకమైన కలర్ తీసుకొచ్చారు. లవ్ ట్రాక్‌లో చాలా బాగుంటారు. జాన్వి చాలా తెలివైన అమ్మాయి. చాలా డెడికేటెడ్ పర్సన్. సినిమాపై చాలా ప్యాషన్ ఉంది. చాలా వినయంగా ఉంటారు.

**మీ తొలి సినిమాకు రూ.25 కోట్ల బడ్జెట్, రెండో సినిమాకు రూ.350 కోట్ల బడ్జెట్. ఎలా అనిపిస్తోంది?**

–ఇది చరణ్ గారి వల్లే సాధ్యమైంది. హీరోని బట్టి సినిమా తయారయ్యే విధానం మారుతుంది. ఇదే కథను రూ.20 కోట్లలో తీయాలనుకుంటే కథకు కావాల్సినవి జరగకపోవచ్చు.

**ఈ సినిమాలో 'అబ్బనీ తీయని దెబ్బ' పాటను రీక్రియేట్ చేశారని విన్నాం?**

–లేదు. అది రేడియోలో మాత్రమే వినిపిస్తుంది. అది వచ్చినప్పుడు ప్రేక్షకులు కథ నుంచి బయటకు వచ్చే అవకాశం ఉందని భావించి దాన్ని కూడా మ్యూట్ చేసేశాం.

**ఏఆర్ రెహమాన్ గారి గురించి?**

నాకు రోజా, బొంబాయి.. రెహమాన్ గారి ఆల్బమ్స్ చాలా ఇష్టం. ఆయనతో పనిచేయాలని ఎప్పటినుంచో కల కన్నాను. ఈ సినిమా ద్వారా ఆ అవకాశం వచ్చింది. ఆయన పాటలను స్వయంగా పాడుతుంటే వింటూ చాలా ఎంజాయ్ చేశాను. లైఫ్ లాంగ్ ఆయనతో సినిమాలు చేయాలని ఫిక్స్ అయిపోయాను.

–ఈ సినిమాలో ఇంకా రెండు పాటలు ఉన్నాయి. ఆ రెండు కూడా అదిరిపోతాయి.

మస్సా మస్సా పాట రెహమాన్ గారు చేసిన తర్వాత దాదాపు రెండు నెలలు ఎవరికీ వినిపించలేదు. మరో ఆప్షన్ కావాలని అడిగాను. ఒకరోజు చరణ్ గారు కారులో వెళ్తూ ఆ పాట విన్నారు. ఆయనకు చాలా నచ్చింది. "అదిరిపోయింది" అన్నారు. తర్వాత మరో ఆప్షన్ తీసుకోలేదు. అది చరణ్ గారి జడ్జ్‌మెంట్.

–అనంత శ్రీరామ్ గారు చాలా చక్కని పాటలు రాశారు. అన్ని పాటల విషయంలోనూ ఎంతో సహక రించారు.

**మీరు పుష్ప గురించి మాట్లాడినప్పుడు "పది కేజీఎఫ్‌లతో సమానం" అన్నారు. మరి పెద్ది గురించి?**

–పుష్పరాజ్ మైండ్‌లో ఉంటే... పెద్ది గుండెల్లో ఉంటాడు.

**రామ్ చరణ్ గారు మీ గురించి మాట్లాడుతూ ఇండియాలో టాప్-5 డైరెక్టర్లలో మీరు ఉంటారని అన్నారు. ఎలా అనిపించింది?**

–అది చరణ్ గారి అభిమానం.

**రామ్ చరణ్ గారికి ఈ సినిమాలో చాలా గాయాల య్యాయని విన్నాం?**

అవును. ఈ సినిమా షూటింగ్‌లో చరణ్ గారికి చాలా గాయాలయ్యాయి. ముఖ్యంగా రెజ్లింగ్ సన్నివేశాల్లో దెబ్బలు తగిలాయి. కంటికి గాయం అయ్యి రక్తం



కారినప్పుడు మాత్రం నాకు చాలా భయమేసింది. చిరంజీవి గారు తిడతారేమో అని భయమేసింది. అది కెమెరాలో కూడా రికార్డ్ అయింది. ఒక ఫైట్ సీన్‌లో పొరపాటున తగిలింది. అయితే చిరంజీవి గారు "బుచ్చి వీడియో పంపించు" అన్నారు (నవ్వుతూ).

**చరణ్ గారి ట్రాన్స్‌ఫర్మేషన్ గురించి?**

–పెద్ది జర్నీని మూడు దశలుగా విభజించాం. ప్రతి దశకు లుక్ ఎలా ఉండాలో ఏఐలో డిజైన్ చేసి ఆయన దగ్గరకు తీసుకెళ్లాను. నేను డిజైన్ చేసిన దానికంటే ఇంకా అద్భుతంగా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ మైండ్‌బ్లోయింగ్‌గా అనిపించింది.

**క్లైమాక్స్ గురించి అందరూ మాట్లాడుతున్నారు. అది ఎలా ఉంటుంది?**

–ఒక కమర్షియల్ హీరోను ఆర్గానిక్‌గా చూపించడం కత్తి మీద సాము లాంటిది. క్లైమాక్స్ ఎలా ఉంటుందో మీరు బిగ్ స్క్రీన్‌పై అనుభవించాలి. ఇప్పటివరకు చూసినవాళ్లంతా ఎక్స్‌ట్రార్డినరీగా ఉందని చెప్పారు.

**రిలీజ్ ట్రైలర్ ఉంటుందా?**

–ఇంత బజ్ ఉన్న సినిమాకు రిలీజ్ ట్రైలర్ అవసరం లేదు. నిజానికి ఈ ట్రైలర్ కూడా అవసరం లేదన్నారు. ఒకప్పుడు పాటల క్యాసెట్లు కొనుక్కొని సినిమాలకు వెళ్లేవాళ్లం.

**ఇప్పుడు కంటెంట్ అంతా ముందే ఇచ్చేస్తే థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ ఏముంటుంది?**

ఈ సినిమాలో స్పోర్ట్స్ ఎమోషన్‌తో పాటు బ్యాక్‌డ్రాప్‌లో చాలా పెద్ద కథ ఉంటుంది. ఒక 15 నిమిషాల మెయిన్ ఎమోషనల్ బ్లాక్ ఉంది. దాన్ని ట్రైలర్‌లో రివీల్ చేయలేదు.

**నిర్మాత సతీష్ గారి గురించి?**

–నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పటి నుంచే సతీష్ గారు తెలుసు. చరణ్ గారు ఆయనకు సినిమా చేద్దామని చెప్పారు. ఆయన చాలా పాషన్ వున్ ప్రొడ్యూసర్. చాలా పాజిటివ్‌గా ఉంటారు. ఈరోజుకీ ఫోన్ చేసి "తిన్నావా?" అని అడుగుతుంటారు. ఆయనతో పనిచేయడం చాలా ఆనందంగా అనిపించింది.

**ఫైనల్ కాపీ చూసుకున్నాక ఎలా అనిపించింది?**

మంచి సినిమా తీశాననే ఫీలింగ్ కలిగింది.

**సుకుమార్ గారి నుంచి ఎక్కువగా ఏం నేర్చుకున్నారు?**

ఆయన ఒక సినిమా చేస్తున్నప్పుడు పూర్తిగా అదే సినిమా గురించి మాత్రమే ఆలోచిస్తారు. మరో కథ వైపు ఆయన మనసు వెళ్లదు. పెద్ది చూసిన తర్వాత సెకండాఫ్ తన ఫేవరెట్ అని చెప్పారు.

**ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ గురించి?**

–ఇది విజయనగరం బ్యాక్‌డ్రాప్‌లో జరిగే ఫిక్షనల్ స్టోరీ. 1985 నాటి పరిస్థితులను రీక్రియేట్ చేయడానికి అవినాష్ అద్భుతమైన ఆర్ట్ వర్క్ చేశారు. ప్రతిదీ చాలా నేచురల్‌గా ఉంటుంది.

**పెద్ది గురించి ఒక మాటలో చెప్పాలంటే?**

–ఫ్యామిలీతో కలిసి వెళ్లి హ్యాపీగా చూడండి. సూపర్‌గా ఉంటుంది. చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. కమర్షియల్‌గా ఉంటుంది. ఇందులో చరణ్ గారు కనిపించరు... పెద్ది మాత్రమే కనిపిస్తాడు. పెద్ది ఆట నుంచి ఏం నేర్చుకున్నాడు, ఆ ఆట అతనికి ఏమిచ్చింది అనేది ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది.

**చిరంజీవి గారు సినిమా చూశారా?**

–ఇంకా చూడలేదు. ఎప్పుడు చూస్తారా అని ఎదురు చూస్తున్నాను. సురేఖ మేడమ్ ఒక సీక్వెన్స్ చూశారు. చాలా ఎమోషనల్ అయ్యారు.

**నెక్స్ట్ ప్రాజెక్ట్ గురించి?**

–ఒక మంచి కథ సిద్ధంగా ఉంది. ఎవరితో చేస్తానేది తర్వాత చూద్దాం. –ఎన్టీఆర్ గారు పిలిస్తే మాత్రం పరిగె త్తుకుంటూ వెళ్లి కథ చెబుతాను.

## రాజకీయాల్లోకి ధనుష్..!?

తమిళనాడులో సినిమా రంగానికి, రాజకీయాలకు దశాబ్దాల కాలంగా విడదీయరాని బంధం ఉంది. ఎంజీఆర్, జయలలిత, విజయ్‌కాంత్ నుంచి నిన్నటి దళపతి విజయ్ వరకు ఎంతోమంది సినీ తారలు ప్రజా క్షేత్రంలోకి వచ్చి నాయకులుగా రాణించారు. ఈ నేపథ్యంలో కోలీవుడ్ స్టార్ హీరో, జాతీయ అవార్డు గ్రహీత ధనుష్ కూడా భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందా అనే చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. ఇటీవల విజయ్ 'తమిళగ వెట్రి కజగం' పార్టీని స్థాపించి 2026 అసెంబ్లీ ఎన్నికల్లో సంచలన



విజయం సాధించిన ఈ తరుణంలో, ధనుష్ పొలిటికల్ ఎంట్రీపై ఆయన తండ్రి, ప్రముఖ సీనియర్ దర్శకుడు కస్తూరి రాజా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. చెన్నైలో జరిగిన ఒక సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి రాజాకు, ధనుష్ రాజకీయ ప్రవేశంపై ఎదురైన ప్రశ్నకు ఆయన ఎంతో వ్యూహాత్మకంగా సమాధానమిచ్చారు. ఒకప్పుడు తమిళనాడు రాజకీయ దిగ్గజం కరుణానిధి జీవించిన గోపాలపురం, నేటి ముఖ్యమంత్రికి సంబంధించిన పోయస్ గార్డెన్ ప్రాంతాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ.. ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లోకి ఎవరైనా రావచ్చునని, అది వారి వ్యక్తిగత ఇష్టమని పేర్కొన్నారు. తనకు వయసు అయిపోయింది కాబట్టి తాను రానని, కానీ భవిష్యత్తులో తన కొడుకులు ధనుష్, సెల్వరాఘవన్ లేదా తన మనవళ్లు కూడా రాజకీయాల్లోకి అడుగుపెట్టవచ్చని స్పష్టం చేస్తూ ఊహాగానాలకు మరింత బలాన్ని చేకూర్చారు. ఈ సందర్భంగా కస్తూరి రాజా తన పాత రోజులను గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఒకప్పుడు తేని జిల్లా నుంచి బతుకుదెరువు కోసం చెన్నై వచ్చేటప్పుడు తన చేతిలో కనీసం రూ. 50 కూడా లేవని, 19 ఏళ్ల వయసులోనే వివాహం జరగ్గా భార్య విజయలక్ష్మి ఇచ్చిన ప్రోత్సాహంతోనే దర్శకుడిగా నిలదొక్కుకున్నానని చెప్పారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని పూర్తిగా మార్చిన చిత్రం ధనుష్ మొదటి సినిమా 'తుళ్లువదో ఇళమై' అని పేర్కొన్నారు. కెమికల్ ఇంజినీరింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన తన పెద్ద కొడుకు సెల్వరాఘవన్ 'కాదల్ కొండేన్' చిత్రంతో అద్భుతమైన దర్శకుడిగా మారాడని, అలాగే తన ఇద్దరు కుమార్తెలు కార్తీక, విమల గీత ప్రస్తుతం చెన్నైలో ప్రముఖ డాక్టర్లుగా సమాజానికి సేవలు అందిస్తున్నారని ఆయన గర్వంగా వెల్లడించారు. ఇక ధనుష్ విషయానికి వస్తే.. కేవలం నటుడిగానే కాకుండా దర్శకుడిగా, గాయకుడిగా, నిర్మాతగా తిరుగులేని క్రేజ్ సొంతం చేసుకున్న ఆయన, చాలా కాలంగా తన అధికారిక అభిమాన సంఘాల ద్వారా తమిళనాడు వ్యాప్తంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు విద్యా దానం, వరదల సమయంలో సహాయక చర్యలు, తన పుట్టినరోజు సందర్భాల్లో నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ లాంటి సామాజిక కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో చేస్తున్నారు. ఈ గ్రౌండ్ వర్క్ అంతా భవిష్యత్తు పొలిటికల్ ఎంట్రీ కోసమేననే విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ధనుష్ కోలీవుడ్‌లోనే మోస్ట్ డిమాండ్ ఉన్న టాప్ స్టార్స్‌లో ఒకరిగా కొనసాగుతున్నారు. ఇటీవల 'సార్', 'రాయన్' వంటి చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద తన మార్కెట్ స్టామినాను నిరూపించుకున్న ఆయన, ఇటీవలి కాలంలో 'కుబేర' సినిమాతో పాటు 'ఇడ్లీ కడై', 'కర' సినిమాలు చేశారు. ఇప్పుడు తన ప్రాజెక్ట్ తో ఎంతో బిజీగా ఉన్నారు. ఇటు సినిమాలతో బాక్సాఫీస్ సామ్రాజ్యాన్ని ఏలుతూనే, అటు సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరవుతున్న ధనుష్, భవిష్యత్తులో నిజంగానే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి తండ్రి మాటలను నిజం చేస్తారేమో చూడాలి.

## #NBK111- బాలయ్య బర్త్‌డే స్పెషల్ ఎక్స్‌ప్లోసివ్ జూన్ 10న రిలీజ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, మాస్ యాక్షన్ స్పెషలిస్ట్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం #NBK111 ఇప్పటికే మ్యాసీవ్ బజ్ క్రియేట్ చేస్తోంది. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ కావడంతో అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. పవర్‌ఫుల్ యాక్షన్, భారీ స్థాయి మేకింగ్ తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్



బ్యానర్‌పై నిర్మాత వెంకట సతీష్ కిలారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా జూన్ 10న ఈ చిత్రానికి సంబంధించిన ఓ భారీ అప్డేట్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ మేరకు విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుం టోంది. భారీ ఎన్‌బీకే అక్షరాలు ఇనుప గొలుసులతో బంధించినట్లుగా కనిపిస్తూ, బాలయ్య పవర్‌ను ప్రజెంట్ చేస్తున్నాయి. "No More Vintage, Only New Age" అనే ట్యాగ్‌లైన్ బాలకృష్ణను సరికొత్త అవతారంలో చూపించబోతున్న సంకేతాలు ఇస్తోంది. పోస్టర్‌లో కనిపిస్తున్న బుల్లెట్ విజువల్స్, జూన్ 10 తేదీతో కలిపి అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో శరవేగంగా జరుగుతోంది. ప్రధాన తారాగణం పాల్గొంటుండగా, కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఇటీవల మంచు మనోజ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కూడా ఈ చిత్రంలో భాగమవు తున్నట్లు ప్రకటించారు. కథలో కీలకమైన, పవర్‌ఫుల్ పాత్రలో మనోజ్ కనిపించనున్నారు. మాస్ ఎంటర్‌టైనర్లను తెరకెక్కించడంలో తనదైన ముద్ర వేసిన గోపీచంద్ మలినేని, మరోసారి హై–వోల్టేజ్ యాక్షన్‌తో పాటు బలమైన భావోద్వేగాలతో కూడిన కథను సిద్ధం చేశారు. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే మేకర్స్ ప్రకటించ నున్నారు.

## దీపికాకు జాన్వీ స్ట్రాంగ్ కౌంటర్?

సినిమా పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత చర్చనీయమైన అంశాల్లో వర్క్ కల్చర్ ఒకటి. ముఖ్యంగా బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీల్లో పని గంటలు, షూటింగ్ విధానం, ఆర్టిస్టులపై ఉ ండే ఒత్తిడి వంటి అంశాలపై తరుచు చర్చ జరుగుతునే ఉ ంటుంది. అయితే, ఈ చర్చకు కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె. స్పిరిట్, కల్కి 2 వంటి భారీ ప్రాజెక్ట్‌ల నుంచి ఆమె తప్పుకున్నారనే వార్తలు వచ్చిన తర్వాత.. పని గంటల వివాదం ఇండస్ట్రీ మొత్తం చర్చనీయంగా మారుతుంది. దీపికా పదుకొణె రోజుకు పరిమిత గంటలే పని చేయాలనే నిబంధన పెట్టారని, షూటింగ్ షెడ్యూల్స్ విషయంలో కొన్ని అభిప్రాయ భేదాలు తలెత్తాయని అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో టాలీవుడ్ వర్క్ కల్చర్‌పై రకరకాల కథనాలు వెలువడ్డాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు షూటింగ్‌లు జరుగుతాయని, ఆర్టిస్టులపై భారీ ఒత్తిడి ఉ ంటుందని కొందరు వ్యాఖ్యానించారు. అయితే, ఈ వివాదంపై తాజాగా బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ చేసిన వ్యాఖ్యలు కొత్త మలుపు తిప్పాయి. 'దేవర' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన జాన్వీ కపూర్, ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె టాలీవుడ్‌లో తనకు ఎదురైన అనుభవాలను పంచుకుంది. తెలుగు సినిమా సెట్స్‌లో సమయపాలనకు చాలా ప్రాధాన్యత ఇస్తారని, పనిగంటలను



చాలా క్రమబద్ధంగా ప్లాన్ చేస్తారని ఆమె వెల్లడించింది. నటీనటులతో పాటు టెక్నీషియన్ల సంక్షేమాన్ని కూడా ఇక్కడ ఎంతో గౌరవిస్తారని పేర్కొంది. జాన్వీ మాటల్లో చెప్పాలంటే.. టాలీవుడ్‌లో లంచ్ బ్రేక్ అనేది కేవలం పేరుకే ఉండదట. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భోజనం చేసి, కాసేపు విశ్రాంతి తీసుకునేలా ప్రత్యేక సమయం కేటాయిస్తారట. ఆ తర్వాత మళ్లీ షూటింగ్‌లో పాల్గొనడం వల్ల పనితీరు మరింత మెరుగ్గా ఉంటుందని ఆమె అభిప్రాయపడింది. అంతేకాకుండా దేవర, పెద్ది సినిమాల షూటింగ్ సమయంలో తాను రోజుకు 9 గంటలకు మించి ఎప్పుడూ పని చేయలేదని స్పష్టం చేసింది.


Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/26/A2380